విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం, 11 డిసెంబర్ 2025 — 8 పేజీలు

నేడే కడప నగర మేయర్ ఎన్నిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర పాలక సంస్థ మేయర్ ఎన్నిక నేడు జరుగనుం ది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించే జనరల్ బాడీ సమావేశంలో నూత న మేయర్‌ను ఎన్నుకుంటారు. బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్, ఎన్నికల అధికారి జేసీ అదితిసింగ్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కమిషనర్ ఎన్.మనోజ్ రెడ్డి, అడిషన్ కమిషనర్ రాకేష్ చంద్రం తో కలిసి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నిక సందర్భంగా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. మేయర్ ఎన్నికకు గత మేయర్ సురేష్ బాబు పిటిషన్పై మధ్యాహ్నం తీర్పు వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథరెడ్డిని ఆ పార్టీ అధిష్టానం వెల్లడించనున్న హైకోర్టు నియమించింది. ఉత్తర్వులను ఆయన జేసీకి అందజేశారు. మేయర్ ఎన్నికల బరిలో ప్రధానంగా ముగ్గురు

కార్పొరేటర్ల పేర్లు వినిపిస్తున్నాయి. 10వ డివిజన్ కార్పొరేటర్ ఎం.మల్లికార్జున, 37వ డివిజన్ కార్పొరేటర్ సమ్మెట వాణి, 47వ డివిజన్ కార్పొరేటర్ పాక్ సురేష్ పేర్లు వినిపిస్తున్నా, మేయర్ ఎన్నిక సందర్భంగా భారీ పోలీసు బందో బస్తుతో పాటు 144 సెక్షన్ కూడా అమలు చేస్తున్నారు.

ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- మూడవ అదనపు జడ్జి ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-రాజంపేట: ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాజంపేట మూడవ అదనపు జడ్జి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం రాజంపేట మండల కేంద్రంలోని బోయినపల్లిలో ఉన్నటు వంటి అన్నమాచార్య యూనివర్సిటీలో న్యాయ కళాశాలను యూనివ ర్సిటీ చైర్మన్ చొప్పా గంగిరెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభిం చారు. వారు మాట్లాడుతూ న్యాయవాది విధులు, లా విద్య ప్రాధాన్యత, ప్రతి పౌరుడికి చట్టాలపై ప్రాథమిక అవగాహన ఎంత అవసరమో వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే న్యాయం సజావుగా అమలవుతుందని తెలిపారు. నేటి యువత అన్ని రంగాల్లో ఆసక్తి చూపుతున్నప్పటికీ, లా కోర్సు వైపు ఎక్కువగా మొగ్గు చూపడం శుభపరిణామమని అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ రిజిస్ట్రార్‌లు, రాజకీయ నాయకులు వంటి ఉన్నతస్థాయి పదవుల్లో ఉన్నవారు న్యాయ విద్యను అభ్యసిస్తే పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతూ, అవినీతి తగ్గే అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. లా విద్యను అభ్యసించేందుకు చేరిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను హృదయపూర్వకంగా అభినందించారు. తొలి బ్యాచ్ విద్యార్థులు రాబోయే జూనియర్స్ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంతు నాయుడు, అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్టు వైస్ చైర్మన్ సి. యల్లారెడ్డి, రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లిఖార్జున రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ స్వర్ణలత, విద్యార్థులు పాల్గొన్నారు.

వారసులకు ఊరట

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: కూటమి ప్రభుత్వం వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఊర టనిచ్చే నిర్ణయం తీసుకుంది. కుటుంబ సభ్యుల మధ్య భాగ పంపిణీ ఒప్పందాల రిజిస్ట్రేషన్ రుసుములో సమూల మార్పులు తెచ్చింది. ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువ రూ.10లక్షల లోపు ఉంటే స్టాంప్ డ్యూటీగా రూ.100 చెల్లిస్తే సరిపోతుంది. రూ.10 లక్షల పైన ఉంటే రూ.1,000 చెల్లించాలి ఉంటుంది. అది వ్యవసాయ భూములకు మాత్రమే. తమ ఆస్తులకు వీలునామా రాయకుండా కుటుంబ పెద్ద మరణిస్తే ఆయన ఆస్తుల్ని భార్య, పిల్లలు భాగ పంపిణీ చేసుకుంటారు. ఇలాంటి కేసులకే ప్రస్తుత ఉత్తర్వులు వర్తించనున్నాయి.

వేగం కానున్న ప్రక్రియ

కుటుంబ సభ్యుల మధ్య భాగ పంపిణీకి ప్రభుత్వం ఊరట కల్పించడంతో.. వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లు వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతులు వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఆటో మ్యుటేషన్ జరగనుంది. వారికి పట్టాదారు పాసుపుస్తకాలతో పూర్తి హక్కులు వస్తాయి. రానున్న రోజుల్లో రిజిస్ట్రేషన్లు మరింత పెరగనున్నాయని అధికారులు భావిస్తున్నారు. నూతన విధానంపై ఇంకా పూర్తిస్థాయి అవగాహన రావాల్సి ఉందని ఓ అధికారి స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్రంలోని కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేయడం గమనార్హం.

- భూముల రిజిస్ట్రేషన్ల రుసుం తగ్గింపు
- వేగవంతం కానున్న ప్రక్రియ
- ఆటో మ్యుటేషన్‌కు అవకాశం

యురేనియం ప్రభావిత గ్రామస్తులకు న్యాయం చేస్తాం

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: యురేనియం ప్రభావిత గ్రామస్థులకు నష్టం జరగకుండా న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (యుసిఐఎల్) సమస్యలపై మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి, ప్రాజెక్టు అధికారులు, పులివెందుల డివిజన్ రెవెన్యూ అధికారి, కేకే కొట్టాల గ్రామస్థులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన యుసిఐఎల్ ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి కేంద్ర స్థాయిలో పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతోందన్నారు. యురేనియం ప్రభావిత గ్రామస్థుల సమస్యలు,వారి ప్రతిపాదనలను పరిశీలించి కేంద్రానికి నివేదిస్తామన్నారు. స్థానిక సమస్యలను పరిగణన లోకి తీసుకుని,ప్రాజెక్టు అవసరాలు,నిర్వహణ సామర్థ్యం దృష్ట్యా.. కొత్త టెయిలింగ్ పాండ్ నిర్మాణం చేపట్టడానికి ముందే ల్యాండ్ కమిటీని ఏర్పాటు చేసి కేకే కొట్టాల గ్రామాన్ని భూసేకరణ చేపట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. దీనిపై పబ్లిక్ నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు దాదాపు 6 నెలల సమయం పడుతుందన్నారు. అంతేకాకుండా నిర్వహణలో ఉన్న పాత టెయిలింగ్ పాండ్ ఎత్తును పెంచుకునేందుకు కానీ, ఏదైనా మరమ్మతులు చేపట్టేందుకు కానీ ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిన

అవసరం ఉందన్నారు. దేశాభివృద్ధి, ఉత్పాదక ప్రయోజ నాల కోసం.. స్థానికులు తమ సొంత భూములు, సొంత నివాసాలను వదులుకోవడం త్యాగంతో కూడుకున్న విష యమే అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఊరిని కోల్పో తున్న యురేనియం ప్రభావిత గ్రామస్థులకు చట్టప రంగా, న్యాయ పరంగా జిల్లా యంత్రాంగం సహకరిస్తుందన్నారు. కేకే కొట్టాల గ్రామస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పరిహారం,ఉపాధి అవకాశాలను న్యాయబద్ధంగా కల్పి స్తామన్నారు. గతంలో పరిహారంతో పాటు ఇంకా కొంత మందికి పెండింగ్ లో వున్న ఉద్యోగ కల్పన కూడా త్వరలో క్లియర్ చేయాలని యూసీఐఎల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

..మిగతా 2లో

పదవులకు రాజీనామా చేసి దీక్షలు చేయండి

- వైసిపి దీక్షల నాటకం రాజంపేటకు ప్రమాదం

- వైసిపి నాయకులకు టిడిపి ఇన్చార్జ్ సవాల్

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేటకు తీవ్ర అన్యా యం చేసి ఇక్కడి ప్రాంత ప్రజల గొంతు కోసిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాజంపేట విషయంలో తప్పు చేశారని వైసిపి నాయకులు ప్రకటించి స్వచ్ఛందంగా పార్టీకి, పదవులకు రాజీనామా చేసి జేఏసీతో కలిసి ఉ మ్మడిగా పోరాడాలని, అలాకాకుండా రాజకీయ లబ్ధి కో సం వైసిపి డైరెక్షన్లో వైసిపి కండువాలు వేసుకొని మరీ దీక్షలు చేస్తే రాజంపేటకు న్యాయం జరగదని, గొంతు కోసినవారే కాపాడమని అరిస్తే అది ఎలా ఉంటుందో వైఎస్ఆర్సిపి నాయకులను చూస్తే అర్థమవుతుందని రా జంపేట టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు, జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ఆగ్ర హం వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన సందర్భంలో నాటి జడ్పీ చైర్మన్, నేటి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అనాడు రాజం పేట జిల్లా కేంద్రం గురించి ఎందుకు పట్టించుకోలేదని విమర్శించారు.బుధవారం రాజంపేట జిల్లా సాధన కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ కూడలిలో ప్రారంభమైన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఆయన సందర్శించి తన సంపూర్ణ మద్దతును తెలియజేశారు. అయన మాట్లాడుతూ రాజంపేట జిల్లా సాధన కోసం ఆనాడు వైకాపా నాయకులు పోరాడకుం డా నేడు నాలుగు దండలు వేసుకుని ముసలి కన్నీరు కారిస్తే జిల్లా కేంద్రం ఎలా వస్తుందని ప్రశ్నించారు. గత వైకాపా హాయంలో ఉమ్మడి కడప జిల్లా విభజన

జరిగిన సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రం చేయ డం ఎంతో సులువుగా ఉండేదన్నారు. ఆ దిశగా నాటి జడ్పీ చైర్మన్, నేటి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, వైకాపా నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని ఘాటుగా విమర్శించారు. రాజంపేట జిల్లా కేంద్రం ఏర్పాటు కో సం చిత్తశుద్ధితో పోరాటం చేయాలని, ఈ ప్రాంత వాసి గా తన సంపూర్ణ సహకారం జేఏసీకి అందిస్తానని తెలి యజేశారు. అందరూ కలిసి వస్తే తాను ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ అపాయింట్మెంట్ తీసుకుంటానని చమర్తి తెలియజేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, అబ్బూరి ప్రభాకర్ నాయుడు, బు క్కే రాజశేఖర్ నాయక్, కాంగ్రెస్ రాజంపేట నియోజక వర్గ బాధ్యులు పూల భాస్కర్, జేఏసీ సభ్యులు నీలి ఈ శ్వరయ్య, చల్లా సుధాకర్, చిట్వేలి రవికుమార్, సికిం దర్, జనసేన మీడియా కోఆర్డినేటర్ చింతల శివ, స మ్మెట శివప్రసాద్, డి.ఎస్ రావు, మాజీ సర్పంచ్ ఎం. ఎల్ లక్ష్మీనరసయ్య, బిజెపి నాయకులు షబ్బీర్ అహ్మద్, అబ్బిగారి గోపాల్, సుధాకర్ బాబు, డాక్టర్ నవీన్ కు మార్, విద్యార్థి, నాయకులు పాల్గొన్నారు.

హిందూ సమాజంలో ఐక్యతే లక్ష్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్ర స్వయం సేవా సంస్థ ఏర్పాటై 100 సంవత్సరాలు పూర్తయిన నేపధ్యంలో నిర్వహించే హిందూ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ పాల్గొని హిందూ సమాజంలోని ఐక్యతను చాటి చెప్పాలని హిందూ సమ్మేళన సమితి ప్రతినిధులు కోరారు. ఈ మేరకు కడప నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారతదేశంలో దేశంలో హిందూ సమాజం కోసం ఎంతోమంది తమవంతుగా సేవలు అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా హిందువుల సమస్యలు తీర్చేందుకు అనేక ధార్మిక, సామాజిక సంస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు. నేడు భారతదేశంలో హిందూత్వం నిలబడి ఉందని చెప్పేప్పేందుకు దాని వెనుక ఎంతోమంది కృషి ఉందన్నారు. ారృక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి శివకేశవ, శ్రీధర్, సతీష్‌తోపాటు ఇతర నేతలు పాల్గొన్నారు.

ఎల్ఐసి మొబైల్ వాహనాల ప్రచారం ప్రారంభం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: దాదాపు 6లక్షల పాలసీలు ఒకే రోజు సేకరించి 2025 జనవరి 20న ఒక్కరోజులో అత్యధిక పాలసీలు సేకరించిన బీమా సంస్థగా ఎల్ఐసి గిన్నిస్ రికార్డు సాధించిందనీ, అదే స్ఫూర్తితో ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం పనిచేస్తున్నామని ఎల్ఐసి కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.ఆర్.వి. రవికుమార్ అన్నారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయ సమీపంలో మొబైల్ వెహికల్ ప్రచారాన్ని జెండా ఊపి ప్రారంభిస్తూ అయినా మాట్లాడారు. కడప డివిజన్ పరిధిలోని కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో 10మొబైల్ వాహనాలను రంగంలోకి దించుతున్నామని అన్నారు. నవంబర్ 17 నుండి 27 దాకా అంటే 11 రోజులపాటు 10 వాహనాలు, నికరంగా 110 రోజులు అన్నట్టు, ఎల్ఐసి అందిస్తున్న పథకాలను ప్రచారం చేస్తామని అన్నారు. కడప డివిజన్ గత ఆర్థిక సంవత్సరంలో జోన్ లోను, జాతీయ స్థాయిలోనూ మంచి వ్యాపారం చేసి గుర్తింపు పొందిందని, ఈ ఏడాది కూడా ఎల్ఐసి సాధించబోయే వ్యాపార విజయాల్లో కడప డివిజన్ పాత్ర గణనీయంగా ఉంటుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ మొబైల్ వాహనాల ప్రచార ప్రారంభ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ రామకృష్ణ, ఇతర మేనేజర్లు సత్య ప్రసాద్, సాల్మన్ రాజు, మురళీధర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటకృష్ణ, ఆర్మాట్ శ్రీనివాస్, ప్రసాద్, రాకేష్, అవధానం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాపై దుష్ప్రచారం చేయడం తగదు: వర్ర

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: సోషియల్ మీడియాలో తాను వైఎస్ కుటుంబ సభ్యులను దూషించినట్లు నాపై దుష్ప్రచారం చేయడం తగదని వైసీపీ సోషియల్ మీడియా యాక్టివిస్టు వర్ర రవీంద్రారెడ్డి తెలిపారు. బుధవారం కడపలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషియల్ మీడియా వేదిక తనపై జరిగిన ప్రచారంపై పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు నిందితులను పటుకుని ప్రజలకు వాస్తవాలు తెలియజేసి అలాంటివారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో జిల్లా ఎస్పీని కలిసి కేసు విచారణ వేగవంతం చేయాలని కోరతానని ఆయన తెలిపారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనూహ్య స్పందన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్రంలో మెడికల్ కళాశాలల నిర్మాణం, నిర్వహణ, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలో చేపట్టాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని కడప నియోజకవర్గంలో 70వేల మంది ప్రజలు ప్రైవేటీ కరణను నిరసిస్తూ సంతకాలు చేశారని మాజీ ఉపముఖ్యమంత్రి, వైసీపీ నగర అధ్యక్షుడు అంజద్బాషా వెల్లడించారు. ప్రజలు చేసిన సంతకాల మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష ప్రతులను బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయానికి చేర్చే సందర్భంగా ప్రతులను ప్రదర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18మాసాలు పూర్తవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయక వ్యవస్థలను నిర్వీర్యం చేశాయన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగ యువతకు మోసం చేసిందన్నారు. మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకొస్తే చంద్రబాబు నాయుడు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తీసుకోవడం దారుణ మన్నారు. సమావేశంలో మాజీ మేయర్ సురేష్బాబు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యురేనియం ప్రభావిత గ్రామస్తులకు న్యాయం చేస్తాం

మొదటి పేజీ తరువాయి

ఏదైనా సామాజిక బాధ్యతగా యురేనియం ప్రభావిత గ్రామాల్లో మౌలిక అవసరాలను కల్పించేందుకు ఇంకా మెడికల్ క్యాంపులు, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలని, ఆ దిశ గా ఆయా గ్రామ ప్రజలకు సహకారం అందించాలని యూసీయల్ యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్, యుసీఐఎల్ సూపరింటెండెంట్ ల్యాండ్ అక్విజేషన్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్, పీకే నాయర్, తదితరులు పాల్గొన్నారు.

90 మంది విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-సుండుపల్లె: 90మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మానవతా జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో వారి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. 90మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, సమస్యల పరిష్కారానికి వైద్యం అందించడం జరిగిందన్నారు. అనంతరం 90మంది విద్యార్థులకు పేస్ట్, బ్రష్ ఉచితంగా అందజేశారు. లిటిల్ పవర్ స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు, మానవతా కన్వీనర్ కృష్ణంరాజు, లక్ష్మయ్య నాయుడు, రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్పలకు పండ్లు, మెడికల్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-గాలివీడు: మండలదీక్షలు ముగించుకుని శభరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్ప మాలదారులకు ముస్లిం సోదరులు అమీన్ మెడికల్స్ వారి ఆధ్వర్యంలో పండ్లు, మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి, మైనారిటీ యువ నాయకులు ఎస్కే నిజాము ద్దీన్‌లు మాట్లాడుతూ ఇలాంటి సంప్రదాయాలు హిందూ, ముస్లింల మధ్య మత సామరస్యం, ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. గురుస్వాములు, ముస్లిం సోదరులు అమీన్, జైద్,లతీఫ్, సాజిద్, అజీస్, యూనిస్, జాకీర్, సమీవుల్లా, ఖయ్యాం, నజీర్, కరీముల్లా, నూరుల్లా, భూషణ్ నాయుడు, పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు: కఠిన నియమాలతో మండల దీక్షలు పూర్తి చేసిన అయ్యప్ప స్వాములు బుధవారం గాలివీడులో గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. బస్టాండ్ నుంచి గేటు నాలుగు రోడ్ల కూడలి వరకు శోభాయాత్ర భక్తిరసపరివాహంగా సాగింది. ఉదయం పెద్దరు బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం,కుమ్మరపల్లె ఆంజనేయ స్వామి ఆలయం, గేటు రామాలయాల్లో పూజలు జరిపిన దాదాపు 150 మందికి పైగా స్వాములు శిరస్సున ఇరుముడులు ధరించి శబరిమల యాత్రకు పయనమయ్యారు.స్వాములు మరియు వారి బంధువుల కోసం భిక్ష (భోజనం) ను దాత సుబ్రహ్మణ్యం రాజు సౌజన్యంతో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేశారు.అనంతరం భజనలు,హరినామ సంకీర్తనలు మధ్య అయ్యప్ప స్వాముల శోభాయాత్ర ఘనంగా సాగింది. కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వాముల యాత్రలో మండల టీడీపీ అధ్యక్షులు కుమార్ రెడ్డి సహా పలువురు టీడీపీ నాయకులు పాల్గొని స్వాములకు వీడ్కోలు పలికారు.

ఎస్సైని కలిసిన అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు: అట్లూరులో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాగ కీర్తనని బుధవారం మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిళ్ళ .అమర్నాథ్ రెడ్డి , మాజీ ఎన్జీవో సంఘ అధ్యక్షులు సాంబశివారెడ్డి స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగ కీర్తన మాట్లాడుతూ అందరం కలిసి పనిచేద్దాం అని అన్నారు. పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని అమర్నాథ్ రెడ్డి, సాంబశివారెడ్డి నాయకులు ఎస్సై నాగ కీర్తనకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఇక్కడ పని చేస్తూ బదిలీపై కడప టూ టౌన్ వెళ్లిన ఎస్సై రామకృష్ణను దుశ్యాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల కొండు రాజగోపాల్ రెడ్డి, బుర్రి రాజ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి బలోపేతానికి కృషి చేయాలి

- ఎమ్మెల్సీ పిఆర్, రాష్ట్ర నేత గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర-మైలవరం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయాలనీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గిరిధర్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని దోడియం గ్రామం, నక్కవానిపల్లె, పెద్దముడియం మండలంలో ని కొట్టాలపల్లె గ్రామములో గ్రామ సభలు నిర్వహించారు. ఎమ్మెల్సీ,గిరిధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, పెద్దముడియం మండల కన్వీనర్ విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి జెండాలను గ్రామాల్లో ఎగరడంతోపాటు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్దముడియం పరిశీలకులు చిన్న కోమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, బీసీ నేత రామాంజనేయులు,జడ్పీటీసీ మహాలక్ష్మి, దోడియం కిషోర్ కుమార్ రెడ్డి,వినయ్ కుమార్ రెడ్డి నార్జంపల్లె శివారెడ్డి, వద్దిరాల ఉపసర్పంచ్ కులయప్ప, సుబ్బనరసయ్య, చిన్న వేణుతుర్ల సుబ్బారాయుడు, నక్కవానిపల్లె రంగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-నందలూరు: ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం వేడుకలు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల ప్రతినిధులు మండలంలోని నాగిరెడ్డిపల్లి డిఎంసి రోడ్డు ప్రాంతీయ కార్యాలయం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల చైర్మన్ డాక్టర్ డేవిడ్, రాయలసీమ చైర్మన్ వీరబల్లి జై కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా విజిలెన్స్ చైర్మన్ గోపినేని ప్రసాద్, గుంతకల్ రైల్వే కన్సల్టెంట్ మెంబర్ రాచూరి మురళి, నాగరాజు, సాయి, వెంకటేష్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కార్యాలయంలోని గదిలో రక్తపు మడుగు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో రక్తపు మడుగులు ఉండడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. ఏం జరిగింటుందో అంటూ పోలీసులు విచారిస్తున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం అయినా కూడా అంతు చిక్కడం లేదు. కార్యాలయం బయటనే వేచి ఉన్న అధికారులు. కొందరు అధికారులు కుక్కలు,కోతులు అంటూ ఏవేవో అంటున్నారు.ఉపాధి హామీ కార్యాలయం పై భాగంలో ఉంది.పైకి వెళ్లాలంటే క్రింది రూమ్‌లో నుంచి పైకి స్టెప్స్ ద్వారా వెళ్లాలి.అయితే ఇక్కడ ఒక ట్విస్ట్ ఏందంటే,పైన ఉండే రూములో రక్తపు మడుగులు అలాగే తాపలు (స్టెప్స్) వెంట రక్తపు జాడలు ఉన్నాయి.ఉదయం అధికారులు వచ్చేసరికి వేసిన తాళాలు వేసినట్లే ఉన్నాయి.మరి రాత్రి ఏమి జరిగింది అనేది ప్రస్తుతం అందరి ప్రశ్న. పైనుంచి రక్తపు మడుగులు బయటకు వెళ్లాలంటే క్రింద ఉన్న ఒకటే తలుపులు తీసుకుని బయటికి కుక్క రక్తపు మడుగులో మృతి చెంది ఉండడంతో అధికారులు ఊపిరి పిలుచుకున్నారు ఎలా వచ్చారు అనేది ప్రశ్నార్థకంగా ఉంది.ఏది ఏమైనా ఇందులో ఏమి జరిగింది అనే ప్రశ్నలకు పోలీసులు కుక్క కాళ్ళకు కడుపు బాగానే ఇనుప తీగ చుట్టుకొని రక్తం ఉండడంతో కుక్కని నిర్ధారించారు.

రోడ్డు ప్రమాదంలో యువకులు దుర్మరణం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: స్థానిక ముద్దనూరు రోడ్డులోని బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమా దంలో ఇరువురు యువకులు దుర్మరణం చెందిన ఘటన బుధ వారం సాయంత్రం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న తెలంగే కరన్ విలాస్ (23) వినాయక్ శర్వన్ చౌదరి (34) ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొనడంతో మృతి చెందారు. సంఘటన స్థలాన్ని సిఐ విశ్వనాథరెడ్డి పరిశీలించారు. మృతులది మహారాష్ట్రగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

CHANGE OF NAME

I, **MA MAHAMMED SHAREEF**, No. 2612168H, Hav (11 Madras), S/o **MAHAMMED HUSSAIN**, Besta Street, Porumamilla Village & Mandal, YSR District, Andhra Pradesh-516193, have changed my wife's name is entered in my army service records **SUNKARA NAZEMA** instead of **SUNKARA NAJIMA** due to educational certificates and other government records of the name in the civil documents. My correct name is **SUNKARA NAJIMA** which are correct.

పేరు మార్పు

నేను, MA మహమ్మద్ షరీఫ్, నం. 2612168H, హవల్దార్.హవ్ (11 మద్రాస్), S/o అహమ్మద్ హుస్సేన్, బెస్త వీధి, పోరుమామిళ్ల గ్రామం & మండలం, YSR జిల్లా, ఆంధ్రప్రదేశ్-516193, నాభార్య పేరును నా సైనిక సేవా రికార్డులలో సుంకర నజమాకు బదులుగా సుంకర నజీమా అని మార్చుకున్నాను, ఎందుకంటే సివిల్ పత్రాలలో పేరు యొక్క విద్యా ధృవీకరణ పత్రాలు మరియు ఇతర ప్రభుత్వ రికార్డులు సరైనవి.

ENDOWMENTS DEPARTMENT
Sri Eswara & Sri Venugopala Swamy Temple
Thonduru(V&M), Kadapa District
e-Procurement Tender
NIT.No. P/COE/1141/2025 Dt: 03/10/2025

E-Tenders are invited through the e-Procurement portal for **Improvements to Temple**. Interested bidders may visit the official website **www.apeprocurement.gov.in** for detailed information, eligibility criteria, and submission guidelines.

Executive Officer

తుపాన్ బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్: తుపాన్ బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్త ఆందోళనల భాగంగా బుధవారం కడప ఆర్డీవో కార్యాలయం వద్ద సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. గాలి చంద్ర మాట్లాడుతూ తేమ శాతం పెరుతోనూ, ధాన్యం రంగు మారిందని, తాలు, తప్పలు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతున్నారు. కనీసం పంటను ఆరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం, రైతు సేవ కేంద్రం, రవాణా ఇన్ చార్జిలు,కస్టోడియన్ ఆఫీసర్లు రైస్ మిల్లర్స్‌తో కుమ్మక్కైధాన్యం దళారులకు అమ్ముకునే విధంగా వ్యవహరిస్తున్నరన్నారు. దీంతో 75కేజీల బస్తాను రూ.1200 అమ్ముకొని బస్తాకు రూ.400 నుంచి 500 వరకు నష్టపోతున్నారని మధు తెలిపారు. ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు విషయంలో పీయంయాప్, సీం యాప్‌ల పేరుతో అనేక ఇబ్బందులు పెడుతున్నారని రాష్ట్రంలో 2.50లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగిందిని సుమారు 13లక్షల దిగుబడి వస్తుదని అధికారుల అంచనా. మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉన్నప్పటికీ వ్యాపారులు మార్కెట్లో రూ.1600 నుంచి 1700మధ్యలో కొనుగోలు చేస్తున్నారని మధు తెలిపారు వ్యవసాయ, ఉద్యానవన పంటలతోపాటు ఆక్వా రైతులు పరిస్థితి కూడా దయనీయంగా మారింది. ఎగుమతి, దిగుమతి విధానాలు స్వదేశీ రైతంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దేశ రైతంగానికి నష్టం చేసే విధానాల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. దీంతో రైతుల కుటుంబాలు కుదేలు అవుతున్నాయి. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. రైతాంగ ఆత్మహత్యల పరంపర కొనసాగుతుంది. ఇది చాలదన్నట్టు రైతు ప్రయోజనాలకు నష్టం చేసే విధంగా సీడ్ బిల్లు, విద్యుత్తు బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి పోతున్నాయి. కొనుగోలు నిబంధనలు సడలించి ధాన్యం, మొక్కజొన్న, పత్తి తదితర పంటలను మద్దతు ధరలకే కొనుగోలు చేస్తామని, అరటి రైతులకు న్యాయం చేస్తామని, ఉల్లి పంట రైతులకు హెక్టారకు రూ.50వేలు ఇస్తామని, భూమిలేని ప్రతి కౌలురైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందజేస్తామని అనేక వాగ్దానాలు చేశారు వీటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుఫాను వలన రూ.5500కోట్లు పైగా నష్టం జరిగితే ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.1000కోట్ల మేర రైతులకు నష్టం జరిగింది. ఎన్యూమరేషన్ పూర్తి చేసి నెల రోజులైన రైతాంగానికి నష్ట పరిహారం అందించలేదు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి స్వఛరేద పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టడంతో భీమా ప్రీమియం భారంగా ఉండటం వలన ఎక్కువ మంది రైతులు బీమా పథకంలో చేరలేక పోయారు. ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం దక్కే అవకాశం లేకుండా పోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటలను మద్దతు ధరలకు అదనంగా ప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. భూమి లేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ, ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలు చేయాలి. మార్కెట్‌లో ధరలు పడిపోయి నష్ట పోతున్న అరటి, నిమ్మ, బత్తాయి రైతులను వెంటనే ఆదుకోవాలన్నారు. ఆందోళన అనంతరం ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి శంకర్ రావు కు వినతి పత్రం సమర్పించారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి, సి.సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి, వేణుగోపాల్, శంకర్ నాయక్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు, కౌలు రైతు సంఘం నాయకులు సుదర్శన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, సిపిఐ రైతు సంఘం నాయకులు సావంత్ సుధాకర్ , నాగార్జున రెడ్డి, బ్రహ్మం, మల్లికార్జున, మునెయ్య, భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, లింగన్న, సుబ్బరాయుడు, తేజ, చంద్ర,అరుణ్, ప్రదీప్, కొండయ్య, తిరుపాల్, సంగీత పాల్గొన్నారు.

భారీ ఎత్తున ర్యాలీ చేపట్టిన వైసీపీ

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో 70వేల సంతకాల సేకరణ మైదుకూరు పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టిన వైసీపీ శ్రేణులు మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి మాట్లాడుతూ వైద్యానికి వైద్య కళాశాలలకు చంద్రబాబు వెన్నుపోటు పొడుస్తున్నారు వెన్నుపోటు పొడవడంలో బాబు సిద్ధహస్తుడు వైద్యం పేదలకు సొంతం చేయాలన్న ఉద్దేశంతో రాజశేఖర్ రెడ్డి సూర్తితో జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. మెడికల్ కళాశాలలు ఏర్పాటుచేసి జగన్ పేద మధ్యతరగతి విద్యార్థుల వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చారు. జగన్మోహన్ రెడ్డి పై కచ్చ సాధింపుగా వ్యవహరిస్తూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రభుత్వం కంకణం కట్టుకున్నారు. పేద మధ్య తరగతి విద్యార్థుల ఫోట్టా కొట్టి కార్పొరేట్ వైద్య కళాశాలలకు దారాదత్తం చేయడం అనాయము అన్నారు. ఈనెల 17వ తేదీ కోటి సంతకాలతో జగన్మోహన్ రెడ్డి గవర్నర్ ను కలిసి వినతి ప్రతిని అందజేస్తారు.కూటమి ప్రభుత్వం కేవలం ధనవంతుల పక్షం వహించి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోంది. రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు.

ఆందోళన జయప్రదం చేయండి: ఏఐటీయూసీ, సిఐటియు

విశాలాంధ్ర-కడప రూరల్: పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని గ్రాట్యుటీ అమలు చేయాలని 12న రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కడప కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని ఏఐటియుసి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిలు నాగ సుబ్బారెడ్డి, మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక హొచిమిన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాటాడుతూ రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీవర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదనీ రాష్ట్రంలో మిగిలిన 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని సంక్షేమ పథకాలు అమలు చేసి సెంటర్ నిర్వహణకు ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫ్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి 5ఏళ్లలోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శిలు మంజుల లక్ష్మీదేవి పాల్గొన్నారు.

గరుగుపల్లిలో ఆక్రమిత ప్రభుత్వ భూముల స్వాధీనం

విశాలాంధ్ర-గాలివీడు: గరుగుపల్లి గ్రామంలో ఆక్రమణకు గురైన పిలుగుంట్ర రాళ్ల గుట్ట ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్థుల ఫిర్యాదుల నేపథ్యంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలతో రెవెన్యూ, పోలీసు శాఖలు సంఘటన స్థలాన్ని పరిశీలించాయి. తహసీల్దార్ భాగ్యలత, ఎస్సై రామకృష్ణ గ్రామస్థులతో కలిసి సర్వే నంబర్ 696లో 3.80 ఎకరాలు, 697లో 5.44 ఎకరాల ప్రభుత్వం భూమిని గుర్తించి హద్దులు కేటాయించారు. అనంతరం అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా తహసీల్దార్ భాగ్యలత మాట్లాడుతూ, మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వీఆర్ఏల సమస్యలపై 16న మహాధర్నా

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ)లు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16న మంగళగిరిలోని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్ఏ)ఆఫీస్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఏపీ వీఆర్ఏ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం, రాష్ట్ర కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య తెలిపారు.. బుధవారం ఎర్రగుంట్ల తాహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో వీఆర్ఏ జేఏసీ నాయకులు సురేంద్ర కుమార్ రెడ్డి అధ్యక్షతన వీఆర్ఏలతో సమావేశం నిర్వహించారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతు రాష్ట్రవ్యాప్తంగా వివిధ గ్రామాలలో 20,000మంది పైచిలుకు వీఆర్ఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని అన్నారు.. దాదాపు 54శాఖలకు సంబంధించి విధులను ఫుల్ టైం నిర్వహిస్తున్నామని.. విధులు ఎక్కువ జీతాలు తక్కువ అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర తరహాలో ఏపీలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని, నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని కోరారు. ఎన్నికల సందర్భంగా యువగళం పాదయాత్రలో వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను వారు గుర్తు చేశారు. ప్రభుత్వం కొలువుదీరినప్పుడు నుంచి ఇప్పటి వరకు మంత్రులకు, రాష్ట్రస్థాయి అధికారులకు, ఎమ్మెల్యేలకు వివిధ రూపాల్లో తమ సమస్యలను తెలియజేశామని అయినప్పటికీ కూడా వీఆర్ఏల సమస్యలపైన స్పందించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి వీఆర్ఏ 16న మంగళగిరిలో సీసీఎల్ఏ ఆఫీసు ఎదుట జరిగే మహా ధర్నాకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. వీఆర్ఏ జేఏసీ జిల్లా అధ్యక్షులు కోడూరు పుల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ భాష, వీఆర్ఏ జేఏసీ ఎర్రగుంట్ల మండల అధ్యక్షులు వెంకటేష్, నాయకులు వెంకటేశ్వర్లు, జగదీష్ బాబు, ప్రకాష్, చిన్నయ్య పాల్గొన్నారు.

పాఠశాలలకు డెస్కులు, కుర్చీలు వితరణ

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోనికు మ్మరపల్లి పంచాయతీ సూరకవాండ్లపల్లి ప్రాథ మిక పాఠశాలకు బుధవారం గ్రీన్ కో సోలార్ ఆధ్వర్యంలో 12డెస్కులు, 3టేబుల్లు, 5కుర్చీ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడుకు అందిం చినట్లు రామాపురం మండల టిడిపి అధ్యక్షుడు గాలివీటి సురేంద్ర రెడ్డి తెలిపారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయన మాట్లా డుతూ ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు సుమారు 50 మంది పిల్లలు చదువుకుంటున్నారని. వీరికి సింగల్ టీచర్ ఉండడంతో విద్యార్థులు చదువుకు వెనకబడుతున్నారని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రిటైర్డ్ కావడంతో ఓకే ఉపాధ్యాయుడు ఉండడంతో విద్యార్థులు చదువులకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ పాఠశాలకు టేబుల్ వితరణ చేసిన గ్రీన్ కో సోలార్ మేనేజర్ కు భాషకు ఆయన తో పాటు ఆ గ్రామ టిడిపి నాయకులు గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం (సోలార్) గ్రీన్ కో మేనేజర్ భాష మాట్లాడుతూ ఈ పాఠశాలను ఒక్క యూనిట్‌గా తీసుకోని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. పాఠశాలకు వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు దశలవారీగా అభివృద్ధి చేస్తామని అన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి, మండల నాయకులు ప్రదీప్ కుమార్ రెడ్డి, నాయకులు సాఫ్ట్వేర్ ఇంజనీర్ నందలూరు కోటిరెడ్డి సహదేవరెడ్డి, దేవదర్శన్ రెడ్డి, బండపల్లి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

రాచపల్లిలో పశువైద్యాధికారి లేక ఇక్కట్లు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని రాచపల్లి పంచాయతీలో పశువుల హాస్పిటల్‌లో వైద్య అధికారి లేక పశువులకు వైద్యం చేయాలంటే చాలా ఇబ్బంది పడుతున్నామని రెగ్యులర్ పశువైద్యాధికారిని నియమించాలని ఆ గ్రామ టీడీపీ నాయకులు శివారెడ్డి. రవీందర రెడ్డి మదనమోహన్ రామ్మోహన్‌లు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో సుమారు పదివేల పైనే పశువులు. బర్రెలు మేకలు, గొర్రెలు ఉన్నాయని వాటికి జబ్బులు వస్తే చూసే నాధులు లేరని వారు అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న పశువైద్య అధికారి బదిలీ కావడంతో పశువుల వైద్యం చూసేదానికి ఎవరు డాక్టర్లు లేరని తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తమ గ్రామానికి రెగ్యులర్ పశువైద్య అధికారిని నియమించాలని వారు కోరారు.

సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: మండల సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభ భవనంలో ఉప ఎంపీపీలు మల్లు వెంకటమోహన్ రెడ్డి, పొన్న శీను ఆధ్వర్యంలో జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని పలువురు సభ్యులు కోరారు. సభలో సభ్యులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అధికారులు తమ శాఖలకు సంబంధించిన అంశాలను వివరించారు. ఎంపీడీవో వెంకటరమణయ్యతో పాటు అధికారులు పాల్గొన్నారు.

పంటల బీమా, పెట్టుబడి రాయితీ చెల్లించాలి: సిపిఐ

విశాలాంధ్ర-మైలవరం: మొంథా తుఫాను వల్ల పంటలు నష్టపోయిన అన్నదాతలకు బీమా, పెట్టుబడి రాయితీ అందించి ఆదుకోవాలని జమ్మలమడుగు నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి ఇక్బాల్ భాషకు వినతి పత్రం ఇచ్చారు. ప్రసాద్ మాట్లాడుతూ రైతుల పట్ల కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా సిపిఐ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో ఖరీఫ్ సీజన్‌లో 50లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని, అందుకు గాను 6 కొట్ల70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వం తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో దశలవారు ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు. నాగేంద్ర, నవీన్, శంకర్, సంతోష్, పవన్, ధనుష్, విజయ్ పాల్గొన్నారు.

నీలకంఠరావుపేటలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-రామాపురం: మండలంలో నీలకంఠరావుపేట గ్రామంలో రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జేడీఏ శివ నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక రైతు ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలు మాత్రమే తినాలని అలా తినడం వల్ల ఆరోగ్యాలు బాగుంటాయని తెలియజేశారు. కనీసం ఒక్కొక్క రైతు అర్ధ ఎకరా ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలిపారు. ఏఓ నాగమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ క్రాప్ నమోదు చేసుకుంటే అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలియజేశారు. ఉప సర్పంచ్ మహమ్మద్ బాషా మాట్లాడుతూ రైతులందరూ బిందు సేద్యం చేయాలని నీటి వసతి తక్కువ కనుక అందరూ ఉన్న నీటిని ఉపయోగించుకొని ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలియజేశారు. మండల మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ నీలకంఠరావుపేట గ్రామాన్ని కొత్తగా నేషనల్ మిషన్ ఫర్ నాచురల్ ఫామింగ్ క్రింద తీసుకోవడం జరిగిందని ఇక్కడ రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళించేందుకు ఇక్కడ ఒక ఐసిఆర్‌పి నియమించి వారి ద్వారా ఈ గ్రామంలో ఉన్న రైతులందరినీ ప్రకృతి వ్యవసాయం లోకి తెస్తామని తెలియజేశారు. జిడిఏ ఫీల్డ్‌లో వేసినటువంటి ఉద్ది పొలాన్ని చూసి చాలా బావుందని తెలిపారు. ఏవో వీఏఏ, మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: సిఐ

విశాలాంధ్ర-రామాపురం: చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి అన్నారురామాపురం మండలం రాచపల్లిలో బుధవారంరామాపురం సబ్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కొండారెడ్డి మాట్లాడుతూ. సైబర్ నేరగాళ్ల గురించి ఎవరైనా మీకు ఓటిపి వచ్చింది నెంబర్ చెప్పండి బ్యాంకు నెంబర్ చెప్పండి అని అడిగిన మీరు పోలీసు వారికి తక్షణమే ఫిర్యాదు చేయాలన్నారు. అంతే కాకుండా జూదం, కోడి పందెం ఎక్కడైనా ఆడినచో మాకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. బాల్య వివాహాలు చేయడం వలన నేరమని తెలిపారు. ఎస్ఐ శివ కుమార్ మాట్లాడుతూ. ఆక్సిడెంట్ గురించి, ఊర్లనందు బెల్ట్ పెట్టిన. గుట్కా మత్తు పదార్థాలు అమ్మిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రజలు పండుగకు వచ్చినప్పుడు బంగారం జాగ్రత్తగా పెట్టుకోవాలని కొత్తవారు ఎవరైనా కనిపించిన వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. టిడిపి నాయకులు గంగిరెడ్డి, షాన్ బాషా, మదన్ మోహన్, రామ్మోహన, వెంకటరామిరెడ్డి, రాజా, మాజీ ఎంపిటిసి విశ్వనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ సంక్షేమమే లక్ష్యం

- జిల్లా ఎస్పీ బ్యాంక్‌ల ప్రతినిధులతో కీలక సమీక్ష

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ తరపున పోలీస్ సంక్షేమ కార్యక్రమాలను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, బుధవారం రోజు పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రతినిధులతో తమ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 24గంటల సేవకు ఆరోగ్య భద్రత పోలీస్ సిబ్బంది, అధికారులు, హోంగార్డ్స్ నిరంతరం 24 గంటలూ విధి నిర్వహణలో నిమగ్నమై ఉంటారు. ఈ ఒత్తిడితో కూడిన వాతావరణంలో సిబ్బందికి ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు, వారికి మెరుగైన ఆరోగ్య భద్రత (హెల్త్ ఇన్సూరెన్స్) అందించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో, ఎస్పీ ఆయా బ్యాంకులు తమ ఉద్యోగులకు అందిస్తున్న అత్యుత్తమ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీల వివరాలను, త్వరిత గతిన క్లెయిమ్ అయ్యే బీమా పథకాల గురించి క్షుణ?ంగా అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సంక్షేమం కోసం బ్యాంకులు అందించే అన్ని రకాల సేవలను, రాయితీలను కూడా ఈ సందర్భంగా ఎస్పీ చర్చించారు. త్వరలోనే సిబ్బంది కోసం ఒక అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని, ఆ సదస్సులో తమ ఆరోగ్య బీమా పథకాల పూర్తి వివరాలను, ప్రయోజనాలను సిబ్బందికి స్పష్టంగా తెలియజేయాలని ఎస్పీ బ్యాంక్ ప్రతినిధులను కోరారు. ఎస్బీఐ, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రతినిధులతో పాటు, ఏఎఓ త్రినాథ సత్యం, ఆర్ఐ వెలేరే యం. పెద్దయ్య, ఎస్పీ సీసీ ఉదయ్ కుమార్, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని విధాల రైతులను ఆదుకుంటాం: టిడిపి ఇన్చార్జ్ చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: సీఎం చంద్రబాబు సారధ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతాంగ అభ్యున్నతిని అగ్రప్రాధాన్యంగా తీసుకొని, రైతు సంక్షేమానికి అవసరమైన ప్రతి చర్యను వేగవంతం చేస్తుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం పట్టణంలో పర్యటిస్తూ ముందుగా స్థానిక ఏబి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు మన్నూరు సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు బండారు రెడ్డి శేఖర్ గౌడ్ నూతన ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు, రైతుల బలానికి పునాదులని, వాటిని మరింత బలోపేతం చేసి ప్రతి రైతు కుటుంబంలో సుసంపన్నత చేకూరేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అదేవిధంగా రైతుల సమస్యలను విని పించుకోవడమే, కాకుండా వాటికి తక్షణం పరిష్కారం చూపే సమర్థత, నిజాయితీ పక్ష పాతం, ప్రభుత్వ పాలనలో మూల సూత్రాలు ఈ అభివృద్ధి పథంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములుగా చేసుకుంటూ ముందుకెళ్తామన్నారు. అంతకుముందు సొసై టీ చైర్మన్ ఆధ్వర్యంలో చమర్తి జగన్ మోహన్ రాజుకు ఘన స్వాగతం పలికారు.అనంతరం చమర్తికి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మా నించారు. క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దే పల్లి ప్రతాప్ రాజు, కుమార్, నరసింహులు నాయుడు, అభిమానులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయే కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో సేకరించిన కోటి సంతకాల సేకరణ పత్రాలను బుధవారం ఉదయం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం నుండి ప్రత్యేక వాహనం ద్వారా రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రానికి తరలించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ నిరంకుశ పిపిపి విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన లభించిందన్నారు. నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, మేధావులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారన్నారు. జెడ్పిటిసి రత్నమ్మ,బండారు మల్లిఖార్జున, సిహెచ్ రమేష్ బాబు,నందా బాల, మాదినేని వెంకటరెడ్డి, దామర్ల శిద్దయ్య, డివి రమణ, రాజా(గని), కొరముట్ల చంద్రశేఖర్, రౌఫ్,డమ్ము రఘు, భూంపల్లి నాగరాజు, ఆజాద్, సంగరాజు మల్లీశ్వరి, లింగం లక్ష్మికర్, రాజగోపాల్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య చర్యలు మెరుగుపరచండి

- ఎంపీడీవోకు బిజెపి నేతల వినతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం ఎర్రబెల్లి నల్లపురెడ్డిపల్లి కొత్తపల్లి గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు మెరుగుపరచాలని బిజెపి నాయకులు కోరారు. ఆ మేరకు ఎంపీడీవోకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి మూర్తి శ్రీరాములు మాట్లాడుతూ మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో వాటిని తొలగించి శుభ్రపరచాలన్నారు. వర్షాకాలం కావడంతో వర్షపు నీరు నిల్వ ఉండే అవకాశం ఉందన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వాటి సంతానోత్పత్తిని పెంచుకునే అవకాశం ఉందని తెలిపారు. దీనివల్ల దోమలు వ్యాప్తి చెంది వివిధ రకాల వ్యాధులకు దారితీస్తాయన్నారు. పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా పైన తెలిపిన గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, అలాగే ఆయా గ్రామాలలో తాగునీటి సమస్య అలెత్తకుండా చూడాలని తెలిపారు. నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి సత్వరమే అక్కడ మంచినీటి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. పైన తెగిపోయిన గ్రామాలల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని వినతి పత్రంలో కోరినట్లు శ్రీరాములు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, యువమోర్చా నాయకుడు వాజ్పేయి నాయుడు, బిజెపి నాయకులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, అనిల్ కుమార్, శివ నారాయణ, యుగంధర్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

రాజీలేని పోరాటాలు నిర్వహించాలి

- విద్యార్థి హక్కులను కాపాడాలి - మాజీ విద్యార్థి నాయకుడు గాలి చంద్ర పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్: నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ విద్యార్థి నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోరోజుకు పెరుగుతున్నాయని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని విద్యార్థి హక్కులు కాపాడుకోవడానికి రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విద్యార్థులను తల్లిదండ్రులను తీవ్ర మనస్థాపాన్ని గురయ్యే విధంగా ఫీజుల వేధింపులు ఉన్నాయని, ప్రభుత్వం కాకి మాటలు చెబుతూ కాలం గడుపుతున్నదని అన్నారు మెడికల్ కళాశాలలను కాపాడతామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఈ రోజున అన్ని ప్రభుత్వ కళాశాలలను అమ్మడానికి చేస్తున్న ప్రక్రియ పిపిపి విధానాన్ని వెనక్కి తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు విద్యార్థిలోకం సమాయత్తం కావాలన్నారు. యూనివర్సిటీ కేంద్రాలలో ఇప్పటికింకా పూర్తిస్థాయి వైస్ ఛాన్సర్, రిజిస్టర్, పోస్టులను భర్తీ చేయలేదంటే ఉన్నత విద్య పట్ల నిర్లక్ష్యంగా ఉన్నదో అర్థమవుతుందని అన్నారు కాబట్టే ప్రభుత్వ విద్యను పరిరక్షించాలంటే ఉన్నత విద్యారంగంలోని యూనివర్సిటీ కేంద్రాలలో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి కామన్ పీజీ సెట్ విధానాన్ని రద్దు చేయాలి న్యాయం జరుగుతుందని అన్నారు లేనియెడల అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఉద్యమాలకు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం, నూతన కమిటీ కడప జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులు బత్తల శివతేజ, లింగదారి చంద్రలతో పాటు జిల్లా సహాయ కార్యదర్శిగా బత్తల పీటర్, అరుణ్, లీలాకృష్ణ, ఉపాధ్యక్షులుగా సాదిక్, వెంకటరమణ, కోశాధికారిగా నికితలను ఎన్నుకోవడం జరిగింది.

హక్కుల కోసం ఉద్యమించాలి.. సంరక్షించాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: మన హక్కుల కోసం మనం తెలుసుకోవాల్సిన చట్టాలు ఎన్నో ఉన్నాయని గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ కోనయ్య పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని కడప శంకరాపురంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు లోకేష్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన కోమయ్య మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం అనేది హక్కుగా భావించాలని స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లు గడిచిన సామాన్యుల జీవితం అభద్రతాభావంలో ఉందన్నారు. సామాన్యుడకు చదువుకున్న వారికి చట్టాలు హక్కులు తెలియకపోవడం వల్లనే ఇంకా బానిసలుగా బతకాల్సిన పరిస్థితులు నెలకొన్న అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు జీవీ రమణ జిల్లా అధ్యక్షుడు లోకేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సమాన గౌరవం స్వేచ్ఛ ఉండాలని సందేశాన్ని ఐక్యరాజ్యసమితి ఇచ్చిందన్నారు మానవ హక్కులంటే కేవలం చట్టాల్లో ఉన్న పదాలు కాదని జీవించే హక్కు మాట్లాడే హక్కు విద్య ఆరోగ్యం సమన్వత్వం గౌరవం ఇవన్నీ మనం ప్రతిరోజు అనుభవించాల్సిన విలువలను గుర్తు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రతినిధులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెండ రాయుడు, కార్యదర్శిగా సుధాకర్,మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా గంగావతి ని నియమించారు. కార్యక్రమంలో నాయకులు రవి, రాఘవ, రామకృష్ణ, చెంద్రాయుడు, హేమంత్, సుధాకర్,జాకీర్, శిల్పారెడ్డి, ప్రణవతి, గంగావతి తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరంపై కాదు.. సమస్యలపై చర్చకు సిద్ధమా

విశాలాంధ్ర-బి.కోడూరు: భారతదేశంలో అనేక సమస్యలు ఉన్న వాటిని పట్టించుకోకుండా గాలికి వదిలేసి ఎప్పుడో 150 సంవత్సరాల క్రితం రచించిన వందేమాతర గేయంపై పార్లమెంట్ సాక్షిగా, మత విద్వేషాలు రెచ్చగొడుతూ భారతజాతి గర్వించదగ్గ నాయకుడు నెహ్రూ గారిని దోషిగా చూపే విధంగా ప్రధాని మోదీ సంభాషణ ఉందని, దేశంలో ఉన్న సమస్యలపై చర్చకు సిద్ధమా అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ సవాల్ విసిరారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన నాయకుడు విశ్వాసపాత్రుడైతే ఇప్పుడున్న ప్రధాని విశ్వాసఘాతకుడని ఆయన మండిపడ్డారు. స్వాతంత్ర ఉద్యమ పాత్రలో మచ్చుకైనా లేని బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నాయకులు స్వాతంత్ర ఉద్యమ కాలంలో ప్రాణ త్యాగాలు చేసిన నాయకులను కించపరిచే విధంగా మాట్లాడడం దుర్మార్గమని స్వాతంత్రం కోసం 12 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి స్వాతంత్రం సాధించిన నెహ్రూ ప్రసాదించిన స్వాతంత్రంలో 12 ఏళ్లుగా పదవిలో ఉంటూ రాజ భోగాలు అనుభవిస్తున్న మోడీ నెహ్రు గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

నవ్యతకు నిదర్శనం 'ముసలమ్మ మరణం'

- ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: సాహితీవేత్త, విద్యావేత్త, సాహిత్య విమర్శకులు, చతుర భాష దురీణులు, రచయిత, వక్త, ఆదర్శవాది, రాజనీతిజ్ఞుడైన 'కళాప్రపూర్ణ' సర్ కట్టమంచి రామలింగారెడ్డి 19 సంవత్సరాల వయసులో కవిత్వీకరించిన ముసలమ్మ మరణం నాటి నవ్యతకు నిదర్శనమని, ఆయన రాసిన కవిత్వ తత్వ విచారం తెలుగులో తొలి విమర్శన గ్రంథమని, తర్వాత కాలంలోఈ విమర్శ గ్రంథంపై అనేక ప్రతి విమర్శలు వచ్చాయని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. బుధవారం కడప రెడ్డి సేవా సమితి సమావేశ మందిరంలో కడప రెడ్డి సేవా సమితి వారు కట్టమంచి రామలింగారెడ్డి 146వ జయంతిని ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, మధుసూదన రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బొమ్ము భూపాలరెడ్డి, విశ్వనాథరెడ్డి, రాఘవరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, విశ్రాంత తహసీల్దార్ పోలా వెంకటరమణారెడ్డి రెడ్డి, రెడ్డి సేవా సమితి వసతి గృహ విద్యార్థినులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలి

- నేడు ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా - తరలిరావాలంటూ సిపిఐ పిలుపు

విశాలాంధ్ర-పులివెందుల: కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఈ విషయమై పులివెందుల ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహిస్తున్నట్లు ఈ ధర్నా రైతులు తరలిరావాలంటూ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, రైతు సంఘం జిలా& లప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం రైతులను నిలువునా మోసిందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని అందుకు 6కోట్ల 70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ ఏడాది 11.20లక్షల ఎకరాలల్లో పత్తి సాగు చేశారన్నారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, గెగుళ్లు వల్ల 3 లేక 4 క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదన్నారు. వచ్చిన దిగుబడి కూడా రంగు మారడంతో నాణ్యత లేదన్నారు. సిపిఐ కొనుగోలు కేంద్రాలు అనేక కొర్రీలు పెట్టి ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకునే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. దీంతో పత్తి రైతులు యనీయమైన దుస్థితిలో ఉన్నారన్నారు. వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి రైతుల అదాయానికి గండికొడుతున్నారని ఆరోపించారు. కొనుగోలు నిబంధనలు సడలించి ధాన్యం, మొక్కజొన్న, త్తి తదితర పంటలను మద్దతు ధరలకే కొనుగోలు చేస్తామని ఉల్లి పంట రైతులకు హెక్టారుకు రూ.50వేలు ఇస్తామని భూమిలేని ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కిందరూ.20వేలు అందజేస్తామని అనేక వాగ్దానాలు చేశారని, వీటిలో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా మొంథా,తుపాను వల్ల రూ.5500కోట్లకు పైగానష్టం జరిగిఏ ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు వెయ్యి కోట్ల మేర రైతులు నష్టపోయారన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని గురువారం ఉదయం 10గంటలకు ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రవీంద్రనాథ్‌కి అభినందనలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కళాశాల విద్య నూతన ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆర్ట్స్ కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రనాథ్‌ని పరీక్షల నియంత్రణ అధి కారి డాక్టర్ రామకృష్ణ, ఎన్‌సిసి అధికారి కెప్టెన్ డాక్టర్ నీలయ్య అభినందనలు తెలియజేయడం జరిగింది. నీలయ్య మాట్లాడుతూ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది యొక్క సర్వీస్ సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు. చెన్న ప్రసాద్, పరీక్షల విభాగం సిబ్బంది వరుణ్ విశ్వనాథ్ నాయక్, రంగస్వామి, శ్రీనివాసులు, శరత్ బాబు పాల్గొన్నారు.

బిసి హాస్టల్ విద్యార్థులను మోసం చేసింది కూటమి సర్కారే: ఏఐఎస్ఏ

విశాలాంధ్ర-పులివెందుల: బిసి హాస్టల్ విద్యార్థులను కూటమి సర్కారు మోసం చేసిందని ఏఐఎస్ఏ జిల్లా కో కన్వీనర్ దినేష్ కుమార్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇద్యార్థులపై నిర్లక్ష్యం వీటి మెటీరియల్‌ను త్వరగా పంపాలి, లేనిపక్షంలో బిసి హాస్టల్ విద్యార్థులతో కలిసి ఆందోళనలను నిర్వహిస్తామని దినేష్ హెచ్చరించారు.

కోటి సంతకాల ఉద్యమం విజయవంతం

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అధినేత వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం విజయవంతమైనట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ పత్రాలను కేంద్ర కార్యాలయానికి బుధవారం అందజేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన వైద్య కళాశాలను పిపిపి పేరిట కూటమి సర్కారు చేపట్టిన ప్రైవేటీకరణను జగన్ వ్యతిరేకించారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ఉద్యమం చేపట్టారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలో చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం విజయవంతంగా పూర్తి చేశారు. ఆ మేరకు 92వేల సంతకాల పత్రాలను కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సమక్షంలో స్థానిక వైసిపి కార్యాలయం నుంచి జిల్లా పార్టీ కేంద్ర కార్యాలయాలకు పంపారు. ఈ కార్యక్రమాన్ని వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైసిపి కౌన్సిలర్లు, వైసిపి నాయకులు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన ఎస్వి కళాశాల విద్యార్థి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ఈ నెల 6, 7, 8 తారీఖులలో కడప జిల్లా మైదుకూరు గవర్నమెంట్ హైస్కూల్ క్రీడా మైదానంలో జరిగిన అండర్-19 ఎస్ జిఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలలో ఎస్వి జూని యర్ కళాశాల విద్యార్థి యతిన్ చందన్ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యారని ప్రిన్సిపాల్ ఎస్ఎన్ శ్రీనివాసులు,డైరెక్టర్ వసుంధర, అధ్యాపక బృందం, పిడి పుల్లారావు తెలిపారు.2026 జనవరి మూడవ వారంలో మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటున్నారన్నారు. సాఫ్ట్ బాల్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని ఎస్వీ జూనియర్ కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, పిడి అభినందించారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

విశాలాంధ్ర-బద్వేలు: ప్రజా వైద్యం ప్రజల హక్కు అన్న నినాదంతో, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోట్లాది గళాలు ఏకమవుతున్న "ప్రజా ఉద్యమం" కార్యక్రమంలో భాగంగా నేడు బద్వేలు నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుకు స్పందిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విశాలంగా పాల్గొన్న ఈ ర్యాలీని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. బద్వేలు టౌన్‌లోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం నుండి జిల్లా పార్టీ కార్యాలయానికి ప్రజలు స్వచ్ఛందంగా సంతకం చేసిన పత్రాలను తరలించే ఈ ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఇద్దరు నేతలు మాట్లాడుతూ, ప్రజల ప్రతి సంతకం ప్రభుత్వానికి ఇచ్చే శక్తివంతమైన హెచ్చరిక అని పేర్కొన్నారు. సేకరించిన అన్ని సంతకాలను పూర్తిగా డిజిటలైజ్ చేసి, 15వ తేదీన ఇవి జిల్లా కార్యాలయం నుంచి కేంద్ర కార్యాలయానికి పంపనున్నట్లు తెలిపారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి-సిపిఐ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: వ్యవసాయ రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలని సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని, అందుకు గాను 6 కోట్ల 70 లక్షల గోనే సంచులు అందుబాటులో ఉంచామని చెప్పి అచరణలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని విమర్శించారు.తేమ శాతం పేరుతోనూ, ధాన్యం రంగు మారిందని రకరకాల కొర్రీలు వేస్తూ రైతులను అప్పుల ఊబిలోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.భూమి లేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతులందరినీ అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతులకు,కౌలు రైతులకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.వ్యవసాయ రుణాలను మాఫీ చేసి కొత్తగా రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తహశీల్దారు కోనేటి అమర్‌నాథ్‌కు వినతిపత్రం సమర్పించి ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, అన్నమయ్య జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ, శివరామకృష్ణ దేవర, ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శి గంగాధర్, కృష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, బికెఎంయు ఎం జయరామయ్య,మండల కార్యదర్శులు నాగమ్మ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాయపాలెం ఎన్నారైలు రూ.70వేల ఆర్థిక సాయం

- అధైర్య పడకండి మేమున్నాం..
- అద్దంకి సురేష్ కుటుంబ సభ్యులకు భరోసా

విశాలాంధ్ర-చిట్వేల్: అధైర్య పడవద్దు.. మే మున్నాం.. మీకు కష్టాల్లో తోడు నీడగా ఉం టాం.. అంటూ చిట్వేలు మండలం టిడిపి యువ నాయకులు రాజుగుంట నరసింహ ఇటీవల మృతి చెందిన గట్టుమీద పల్లెకు చెందిన యువకుడు అద్దంకి సురేష్ ఇంటికి వెళ్లి బుధవారం ఉదయం ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సురేష్ మృతి చెందిన తర్వాత రాజుగుంట నరసింహ ఆ కుటుంబాన్ని పరా మర్శించి అప్పట్లో 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ధైర్యం చెప్పారు. అనంతరం తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన ఎన్నారైలు పురం సురేష్ మోడం చిరంజీవి సుబ్రహ్మణ్యం, సింగర సుబ్రహ్మణ్యం టీం ఆధ్వర్యంలో ఈ సందర్భంగా 70 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కువైట్ లో ఉన్న పురం సురేష్ గట్టుమీద పల్లె యువకుడి మృతికి విచారం వ్యక్తం చేస్తూ పంపించిన 50వేల రూపాయలను తన పెదనాన్న పురం రమణయ్య ఆధ్వర్యంలో రాజుగుంట నరసింహ టీం ఆ కుటుంబానికి అందజేసింది. అక్కడికక్కడే సింగర సుబ్రహ్మణ్యం కూడా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతి చెందిన సురేష్ తల్లిదండ్రులకు అందించారు. గతంలో అద్దంకి సురేష్ అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్న సమయంలో కూడా పురం సురేష్ కువైట్ నుంచి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. రాజుగుంట నరసింహ మాట్లాడుతూ బాధల్లో ఉన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సహకారంతో ఆదుకుంటామని చెప్పారు. గట్టుమీద పల్లె గ్రామ పెద్దలు యువకులు జనసేన నాయకులతో పాటు మాదాసు నరసింహ, సింగర సుబ్రహ్మణ్యం, తుపాకులు పెంచలయ్య, పురం రమణయ్య, షేక్ రియాజ్, సువారపు నాగేశ్వరరావు, నైనాల వెంకటయ్య, మోడం చిరంజీవి, పురం గోపాలయ్య, కావేరి అవినాష్, అద్దంకి శివ, అద్దంకి మల్లికార్జున, ఎన్ఆర్ బాజీ, గంగయ్య, శంకరయ్య, సువారపు యువరాజ్, గబ్బి మురళి, మాదినేని రాజా, పవన్‌రాజు, సువారపు సుబ్రమణ్యం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచితంగా దుస్తులు, దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని పరిధిలోనే ఉన్న గ్రామాలలో పలుగురోళ్లపల్లె, సోమిరెడ్డి పల్లె గ్రామాలలో నిరుపేదల వృద్ధులకు సహాయం పోరుమామిళ్ల లోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు, చలి దుప్పట్లను పంపిణీ చేశారు. వాటిని సంస్థ ప్రతినిధులు ప్రసాద్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలుగురాళ్లపల్లె పంచాయితీ సర్పంచ్ సోమిరెడ్డి పల్లె మార్తమ్మ చేతుల మీదుగా చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన 200 మంది వృద్ధులకు ఉచితంగా దుస్తులు, చలి దుప్పట్లను అందజేశారు.

దివ్యాంగులకు దుప్పట్లు వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వికలాంగుల కమ్యూనిటీ భవనంలో బుధవారం దివ్యాంగులకు దుప్పట్ల వితరణ అందించారు. అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలు అలాగే మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని సిఐ సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు, జి శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో వివక్షతకు గురైన దివ్యాంగులకు తమ వంతు చేయూతనందిస్తామన్నారు. వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రఘునాథరెడ్డి, వెమేలు వెలుగు ఏపీఎమ్ ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు సాయికుమార్, బషీర్, ఖదీర్ పాల్గొన్నారు.

"యోగి వేమన యూనివర్సిటీ బోటానికల్ గార్డెన్ సందర్శన"

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని సాయిబాబా హై స్కూల్, అక్కయ్యపల్లి, కడప విద్యా ర్థులు బుధవారం ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా కడప-యోగి వేమన యూనివర్సిటీని సందర్శించారు. ఈ ఫీల్డ్ ట్రిప్ను బోటనీ విభాగం అధ్యాపకులు మధుసుదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయిబాబా హై స్కూల్ వైస్ చైర్మన్ ఎంవి సాయి సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. సందర్శన సందరరేగా యూనివర్సిటీ బోటానికల్ గార్డె న్ ప్రాధాన్యం, పర్యావరణ సమతౌల్యంలో మొక్కల పాత్ర, వివిధ ఔషధ మొక్కల ప్రత్యేకతలను విద్యార్థులకు వివరించారు. మొక్కల వర్గీకరణ, విత్తన సంరక్షణ, అరుదైన జాతుల పరి శీలన వంటి విషయాలను ప్రత్యక్షంగా తెలిసుకున్నారు. హెడ్మాస్టర్ సుబ్బరాయుడు, రవితేజ, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

30 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-బద్వేలు: వైఎస్ఆర్సిపి పార్టీలో నుండి టీ డీపీలో చేరిన బద్వేలు మాజీ ఆ ర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షు లు కేవి సుబ్బారావు కు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి ఇన్చార్జి లతేష్ రెడ్డి కె.వి సుబ్బారావుతో పాటు 30కుటుంబాలు టిడిపిలోకి చేరారు. పలువురికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి నాయకులు ఈ సందర్భంగా కేవి సుబ్బారావు మాట్లాడుతూ కోటి మీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం పథకాలు చూసి వైసిపి వీడి టిడిపిలో చేరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ చైర్మన్ వెంకటసుబ్బయ్య మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి రైస్ మిల్లు ప్రసాదు లాయర్ ప్రసాదు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నూతన సచివాలయ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-వేముల: మండల కేం ద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామ వార్డు సచివాలయ నూతన కార్యాలయంను వేముల యంపిడిఓ గంగా దేవి, తెలుగు దేశం పార్టి సీనియర్ నాయకులు పేర్ల శేషారెడ్డి కలసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో నూతన కార్యాలయం ఏర్పాటు చేసాం అని ప్రజలు సేవలు ఉపయోగించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాశీల్దర్ జగదీశ్ బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రంకొండ పోలీసుల మెదడులో మెదిలిన సరికొత్త ఆలోచన

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలంలో దొంగలు స్వైర విహారం చేస్తున్నడంతో పోలీసులు ప్రజలను అప్రమత్తం చేసేందుకు సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఆటోకు మైకును అమర్చి గుర్రంకొండ ప్రజలకు హెచ్చరిక అంటూ పోలీసులు పురవీధుల్లో వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బుధవారం వాల్మీకిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవరెడ్డి, గుర్రంకొండ ఎస్సై బాలకృష్ణ ఆదేశాలతో సిబ్బంది ప్రచారం నిర్వహించారు.

అటల్ బిహారీ వాజ్ వేయి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర- రామసముద్రం : స్వర్గీయ భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి అటల్ బిహారీ వాజ్ పేయి వలు సేవలు మరువలేనివని భారతీయ జనతా పార్టీ జాతీయ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి కొనియాడారు బుధవారం రామసముద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు నీతి నిజాయితీకి మరో పేరే అటల్ జి అని పేర్కొన్నారు. ఆయన శత జయంతి పురస్కరించుకొని జనవరి 14వ తేదీన మదనపల్లి పట్టణంలో అటల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు చెప్పారు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్ ద్వారకానాథ్ రెడ్డి వినయ్ హరి తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లి పుర వీధుల్లో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి పుర వీధుల్లో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నేడు భక్తి శ్రద్ధల నడుమ జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం నుంచి ఉదయం 8 గంటలకు బయలు దేరి పుర వీధుల్లో, పట్టణంలో కేరళ వాయిద్యాలు, దేవ రెద్దులు, చెక్క భజనలతో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహించబడునన్నారు.పట్టణ ప్రజలు, అయ్యప్ప స్వామి భక్తులు, అయ్యప్ప మాల దారులు స్వామి వారి కృపకు పాత్రలు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లి జిల్లా అభివృద్ధి, మార్కెట్ యార్డ్ స్థలం సేకరణపై చర్చ

విశాలాంధ్ర-మదనపల్లె : ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మంగళవారం రాత్రి అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి నెమలి ప్రతిమను అందించి, శాలువాతో సన్మానించారు. ఇందులో భాగంగా కొత్త ఏడాది నుండి అందుబాటులోకి రానున్న మదనపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ కార్యాలయాల భవనాలు, అధికారులకు వసతి సౌకర్యాలు, మదనపల్లి జిల్లా అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా జిల్లాస్థాయి అధికారుల భవనాల గురించి, టమోటో మార్కెట్ యార్డ్ స్థలం సేకరణపైన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి వినతి పత్రం అందజేశారు. అదే క్రమంలో మదనపల్లి పట్టణాభివృద్ధి,మౌలిక సదుపాయాలు కల్పన, రహదారులను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతపైన ముఖ్యమంత్రికి తెలియజేయడం జరిగిందన్నారు.

విజయ భారతి స్కూల్ విద్యార్థిని అర్.సాయి నీహిరాకు అరుదైన గౌరవం

విశాలాంధ్ర-మదనపల్లె: ప్రతిభతో పాటు పథకాలు సాధించినప్పుడే కరాటే విద్యార్థులకు తగిన గుర్తిం పు వస్తుందని విజయభారతి స్కూ ల్ చైర్మన్ డా. యన్. సేతు పేర్కొ న్నారు. కలామ్స్ బుక్ అఫ్ వరల్డ్ రికా ర్డులో 2వ తరగతి చదువుతున్న యన్. యస్. నిశ్చిత, అర్. యస్వంత్ ల కుమార్తె అర్. సాయి నీహిరాకు వరల్డ్ రికార్డు సొంతం చేసుకుంది. ఒక నిమిషం లోపు 170 పంచులు ప్రదర్శించి అతి చిన్న వయసులో వరల్డ్ రికార్డు ను కైవసం చేసుకుంది. కలామ్స్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు నిర్వాహకులు కుమార్వెల్ సర్టిఫికెట్,మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా విజయభారతి స్కూల్ చైర్మన్ డా.యన్. సేతు మాట్లా డుతూ కరాటే మాస్టర్ మాణిసాయి పిల్లలకు కరాటే నేర్పించే విధానం ఆకర్షనియంగా ఉంటుందని పేర్కొన్నారు. యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు స్వర్గీయ గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఎఆర్.సురేష్ శిక్షణ, ఆశీస్సులతో ఇది సాధ్యమయిందని యూత్ కరాటే క్లబ్ ప్రెసిడెంట్ రెన్షి యమ్. మనిసాయి పేర్కొన్నారు.

ముక్త్ భారత్ వంద రోజుల కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి వారి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా స్థాయి సమన్వయ విభాగాలతో బాల్ వివాహ్ ముక్త్ భారత్ వంద రోజుల కార్యక్రమాన్ని సమతా స్వచ్ఛంద సేవ సంస్థ వారి సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కె.హైమావతి మాట్లాడుతూ మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాలు అరికట్టేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా స్థాయి సమన్వయ విభాగాలతో బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని తెలియజేశారు. బాల్య వివాహాలు సామాజిక దురాచారమని, వీటి వల్ల బాల బాలికలు తమ బాల్యాన్ని కోల్పోవడమే కాకుండా వారి యొక్క విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధి, భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని, అదేవిధంగా బాల్య వివాహాలు నిర్మూలించుటలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమం మూడు విభాగాలుగా విభజించబడిన ఇంటెన్సివ్ అవేర్నెస్ క్యాంపెయిన్ మార్చి 8, 2026న ముగుస్తుంది. ఇది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కూడా సూచిస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.వినోద్ కుమార్, జిల్లా వైద్యాధికారి, యంపిడిఒ రాయచోటి, సర్కిల్ ఇన్స్పెక్టర్, మహిళా పోలీస్ స్టేషన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది, గుడ్ నైబర్స్ స్వచ్ఛంద సేవ సంస్థ నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్స్, సమతా స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది, శిశుగృహ, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలు పిపిపి విధానం వైపు అడుగులు వేయడం సిగ్గు చేటు : నిసార్ అహమ్మద్

విశాలాంధ్ర-మదనపల్లె: వైయస్ జగన్మోమోహన్ రెడ్డి పాలనలో తీసుకొచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడాన్ని నిరసిస్తూ మదనపల్లె నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం కోటి సంతకాలు కార్యక్రమంలో తీసుకున్న ప్రతులను మదనపల్లె పట్టణంలో అవెన్యూ రోడ్డు వైసిపి కార్యాలయం నుంచి ఊరేగింపుగా రాయచోటి వైసిపి జిల్లా కార్యాలయానికి తరలించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ వైసిపి నాయకులు శ్రీనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా నిసార్ అహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. డబ్బుల దాహంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు మంత్రి లోకేష్ కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని దీనిని వైసీపి దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని వెల్లడించారు. ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈనెల 15 వ తేదీన జిల్లా వైసీపీకార్యాలయం నుంచి రాష్ట్ర కార్యాలయానికి ప్రతి నియోజకవర్గ నుంచి వచ్చిన కోటి సంతకాల బండిల్స్ తరలిస్తామన్నారు. అక్కడి నుంచి మాజీ సీఎం జగన్ ఆద్వర్యంలో రాష్ట్ర గవర్నర్‌ను కలిసి కోటి సంతకాల సేకరణ ప్రతులను అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా, జడ్పీటీసీ ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటీసిలు, రామసముద్రం, నిమ్మనపల్లె, మదనపల్లె రూరల్ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీ ప్రముఖులతో భేటి అయిన నాగూర్ వలి

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్రంలోని మైనార్టీ ప్రముఖులతో మదన పల్లెకు చెందిన ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లా యిస్ యూనియన్ గౌంరవాధ్యక్షులు నాగూర్ వలి బుధవారం విజయవాడలో భేటి అయ్యారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూఖ్ షుబ్లీ, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ బాషా, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ హాజీ కె.నాగూల్ మీరాలను కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారితో మైనార్టీల సంక్షేమం, అభ్యున్నతికి ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశంపై చర్చించారు. రాష్ట్రంలో ఉర్దూ బాషాభివృద్ధికి, హజ్ యాత్రికలకు కల్పించాల్సిన సౌకర్యాలు, దూదేకులను అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక చొరవ చూపాలని నాగూర్ వల్లి వారిని కోరారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, చంద్రబాబు దూదేకుల అభ్యున్నతికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, హజ్ యాత్రలకు గతంలో కంటే రెట్టింపు సౌకర్యాలు కల్పిస్తున్నారని, ఉర్దూ భాష అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో వీటిని మరింత పటిష్టం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా మదనపల్లి జిల్లా, నియోజకవర్గం అభివృద్ధి, మైనార్టీల సంక్షేమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి కార్య క్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న తీరును వారికి వివరించగా ప్రత్యేకంగా ప్రశంసించారన్నారు.

వ్యక్తి అదృశ్యం.. పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర- మదనపల్లె : కురబలకోట మండలం, తెట్టు పంచాయితీ మేకలవారిపల్లె (లక్కినాయనపల్లె) కు చెందిన వెంకటరమణ అదృశ్య మయ్యాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బుధవారం వెంకటరమణ కుమారుడు చిక్కె అశోక్ మాట్లాడుతూ వారం రోజుల క్రితం మా నాన్న ఇంటి నుండి వెళ్లాడని, రెండు మూడురోజులైనా తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు, తెలిసిన వారి ఇళ్లల్లో వెతికామన్నారు. ఎక్కడా మా తండ్రి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించామన్నారు. మా నాన్న కోసం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నామన్నారు. ఎక్కడికి వెళ్లాడో, ఏమయ్యాడో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్ల వయసు, ఎరుపు రంగులో ఉంటాడని, ఎవరికైనా మా తండ్రి ఆచూకీ తెలిస్తే 7483814578, 8310772569 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

చావుకు బందువులైన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో కె.రవి అనే వృద్దుడు మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఐ హెల్ప్ యుఐ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ను సంప్రదించారు. వారు వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, అహమ్మద్ హుస్సేన్, ఈశ్వర్, వర్ధన్ రెడ్డి, కృప ఆగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు పావిశెట్టీ వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, ప్రసన్న కుమార్, కిరణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

శివపురం సూరత్ సౌజన్యంతో వృద్ధాశ్రమాలలో దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సూరత్‌లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు ధర్మపత్ని మంజుశ్రీ, కుమారుడు తరుణ్ కుమార్ సౌజన్యంతో ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి కశెట్టి హైస్కూల్ ఉపాధ్యాయుడు, ఆర్యవైశ్య సభ ఉద్యోగుల వర్గం సభ్యులు దొంతు మురళీకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలో 43 మంది వృద్ధులకు, అమ్మానాన్న మదర్ తెరిసా వృద్ధాశ్రమంలోని 27 మంది అనాధ వృద్ధులకు శీతాకాలంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా చలి నుండి మాతృ సమానులు పితృ సమానులైన వృద్ధ శ్రమాలలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ వ్యాపార రీత్యా సూరత్ లో స్థిరపడిన శివపురం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పుట్టిన ఊరు ప్రొద్దుటూరుపై మమకారంతో తమ వంతుగా నిరుపేదలకు, అనాధలకు దుప్పట్లు పంపిణీ చేసే సేవ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ రోటరీ ఐ హాస్పిటల్ మా బాల్య మిత్రుడు దొంతు మురళీకృష్ణల ద్వారా నిర్వహించ తలపెట్టడం ఆనంద దాయకం అన్నారు. సమాజంలో ఎందరో వధాన్యులు భిన్న రంగాలలో విశిష్ట సేవలు చేస్తున్నారని నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని భావి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, సేవే లక్ష్యం- రోటరీ ధ్యేయం సంకల్పంతో సమాజం యొక్క సహకారంతో సామాజిక బాధ్యతగా రోటరీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని శివపురం వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆ భగవంతుడు ఎల్లవేళలా అండగా నిలవాలని ఆశిస్తూ ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు. రోటరీక్లబ్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఆ భగవంతుడు సేవ చేసుకునే భాగ్యాన్ని మాకు కల్పించాడని శివపురం వెంకటేశ్వర్లు కుటుంబం లాంటి సహృదయత కలిగిన మహానుభావులందరూ ఇటువంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని సృష్టికర్త దుప్పట్లు సేవా కార్యక్రమానికి సహకరించిన శివపురం కుటుంబ సభ్యులకు దీర్ఘాయుష్ ను ఆర్థిక శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ పాలగిరి ఖాదర్ భాష, ట్రెజరర్ దొంతు బాలాజీ, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమం నిర్వాహకులు పి. సుబ్బ రాయుడు, మేనేజర్ పి.రఘునాథ్, అమ్మా నాన్న మదర్ తెరిసా అనాధ వృద్ధాశ్రమం మేనేజర్ ఎం.రామారావు, సిబిఐటి కళాశాల నోవా రోటరాక్ట్ క్లబ్ సభ్యులు ఎంవి రమణ, పి.రాఘవ, శ్రీ నందన్, సి బాలాజీ, ఈ కార్తికేయ రెడ్డి, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, మైదుకూరు, దువ్వూరు మండలాల కార్యదర్శులు, వృద్ధులు పాల్గొన్నారు.

హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ, వై.యస్.ఆర్ కడప జిల్లా వారి ఆదేశాల ప్రకారము 'ప్రపంచ ఎయిడ్స్ దినం' రెండు వారాల పాటు అవగాహనలో బాగంగా ప్రొద్దుటూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన స్టాల్ మరియు కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్.టి సీనియర్ మెడికల్ ఆఫీసర్స్ సూర్య నాగలక్ష్మి, ఐసిటిసి కౌన్సిలర్స్ బాల గంగిరెడ్డి, ఎ.ఆర్.టి కౌన్సిలర్స్ రేవతి కుమార్, వినయ్, చంద్రలీల, ఎల్ టి సాదిక్ భాష, గోవింద రెడ్డి, ఫార్మసిస్ట్ మహేశ్వరీ, చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ సిబ్బంది ఓలమ్మ, ఔట్ రీచ్ వర్కర్లు భాగ్యలక్ష్మి, సునీత, ఉమా మహే శ్వరి, వంశి మరియు పీర్ ఎడ్యుకేటర్లు, షేర్ ఇండియా సిబ్బంది శివారెడ్డి, గంగ భవాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఐ.వి నివారణ పద్ధతులు, హెచ్.ఐ.వి పరీక్ష మరియు చికిత్స, కళంకాన్ని తగ్గించడం, సురక్షితమైన పద్ధతులను ప్రోత్సహించడం, ప్రజలు పరీక్షలు చేయించుకుని సేవలను పొందేలా ప్రోత్సహించడం, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, నివారణ చర్యలు, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి, హెచ్.ఐ.వి నివారణ చట్టం-2017 వంటి ముఖ్య లక్ష్యాలు పై

సమాచారాన్ని ప్రజలకు అవగాహన కల్పించడానికి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యమని ప్రాజెక్ట్ మేనేజర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించిన మమతా వేదాంత్ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు : తిరుపతిలో ఈ నెల 7వ తేదీన జి.ఎస్.ఆర్ మాగ్నెట్ స్కూల్, అవిలాల (తిరుపతి)లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 'స్టేట్ కరాటే కప్ - 25' పోటీల్లో పీలేరు రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించి, పాఠశాలకు, పట్టణానికి గర్వకారణంగా నిలిచారు. ఈ పోటీల్లో రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు ఆర్.లీలానంద్ రెడ్డి, ఎస్.భవిష్య, ఆర్.చేతనారెడ్డి, ఎస్.తస్లీమ్, ఎస్.డి.ఆయిషా, కె.గీతిక, ఎస్.షాదాబ్, ఎం.హార్దిక్ వివిధ విభాగాల్లో పోటీ పడి తమ ప్రతిభను చాటి, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ జి. ఎనముల్ హక్, పాఠశాల సిబ్బంది మమత, రాజ్యలక్ష్మి, రిజ్వానా, అలాగే రత్నం స్కూల్ యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సభ్యులు పాల్గొని విజేతలను అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.

హిజాబ్ తొలగించాలనడం అమానుషం

విశాలాంధ్ర- పీలేరు : తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా మెడికల్ కళాశాలలో మంగళవారం పరీక్షల సమయంలో ఒక ముస్లిం విద్యార్థినిని హిజాబ్ తొలగించాలని బలవంతం చేయడం అమానుషమని వైసీపీ మైనారిటీ నాయకులు ఖండించారు. బుధవారం రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, కలకడ సర్పంచ్ షావత్ అలీ ఖాన్‌లు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో ఈ సంఘటన చోటు చేసుకోవడం దారుణమన్నారు. పరీక్షకు హాజరయ్యే ముందే బాధిత ముస్లిం విద్యార్థినిని భద్రతా సిబ్బంది పూర్తిస్థాయిలో తనిఖీ చేశారని, అయినప్పటికీ పరీక్ష గదిలోని సిబ్బంది హిజాబ్ తొలగించాలని బలవంతం చేయడం గర్హనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఇష్తియాఖ్, కరీముల్లా,ఇస్హాఖ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనం కోసం గయాల భూమిని కేటాయించాలి

విశాలాంధ్ర- పీలేరు : దొడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్వే నెంబర్ 1414లో గల 2 ఎకరాల ప్రభుత్వ గయాల భూమిని అంబేద్కర్ భవన్ కొరకు కేటాయించాలని పీలేరు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శివకుమార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2011 జనాభా లెక్కల ప్రకారం ఆయా గ్రామ పంచాయతీలలో మొత్తంగా 2010 ఎస్సీ కుటుంబాలు,823 ఎస్టీ కుటుంబాలు వున్నాయి. అన్ని గ్రామాల ప్రజలకు అనువైన పీలేరు పట్టణ ప్రాంతంలో వివాహాలు, సమావేశాలు,శుభాకార్యాలు చేసుకునేందుకు వీలుగా అంబేద్కర్ భవనానికి దొడ్డిపల్లి పంచాయతీ సర్వే నెంబర్ 1414లో దాదాపుగా రెండు ఎకరాలు గల ప్రభుత్వ గయాలు భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గండికోట వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, జాతీయ అంబేద్కర్ సేవా సంఘం నాయకులు గుండ్లూరు సదాశివ, చీనేపల్లి శ్రీనివాసులు,సీనియర్ నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణను అడ్డుకోవడమే మా అభిమతం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: రాష్ట్రంలో గత ప్రభుత్వ హాయంలో మంజూరైన ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకోవడమే తమ అభిమతమని, ప్రైవేటీకరణ కాకుండా అన్ని మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టాలన్నది తమ లక్ష్యమని స్థానిక మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన వైకాపా కార్యకర్తల సమా వేశంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇర్ఫాల్ అహమ్మద్, సల్లారి తిమ్మారెడ్డిలతో కలిసి, మాజీ ఎమ్మెల్యే ప్రజాఉద్యమం, కోటి సంతకాల సేకరణ గోడ పత్రికలను ఆవిష్కరించారు.. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ప్రజా వ్యతిరేఖ చర్యలను చేపడుతుందని, సూపర్ సిక్స్ పథకాలన్నీ ప్రజల ముగింట బోల్తా పడ్డాయని ఆరోపించారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతల శివానందరెడ్డి, ఉపసర్పంచి కేశవరెడ్డి, వైకాపా నాయకులు ముక్తియార్, శివారెడ్డి, చికెన్మస్తాన్, సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ ఎల్పీఎం కొరకు 31లోగా దరఖాస్తులు సమర్పించాలి

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో సొంత భూమి కలిగిన భూ యజ మానులందరూ జాయింట్ ఎల్పిఎం విభజన కొరకు దరఖాస్తులను ఈ నెల 31 లోపు తప్పనిసరిగా సంబంధిత సచివాలయాలు లేదా మీసేవ కేంద్రాలలో సమర్పించవలసిందిగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక అవకాశం వల్ల డిసెంబర్ 31 వరకు దరఖాస్తు రుసుం కేవలం రూ.50 మాత్రమే ఉంటుందని దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. డిసెంబర్ 31 తర్వాత ఈ రుసుం రూ.550కి పెరుగుతుందన్నారు. అందువల్ల ఈ సదవకాశాన్ని వినియోగించుకుని, జాయింట్ ఎల్పిఎం విభజన చేయించుకోని భూయజమానులు వెంటనే తమ సచి వాలయాలు/మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. భూ రికార్డులు సక్రమంగా ఉండడం భవిష్యత్తులో భూ సంబంధిత అన్ని సేవలు పొందటానికి అత్యంత అవసరమని అందువల్ల భూయజమానులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సూచించారు.

నిరుపేదలకు ప్రభుత్వ భూమిని పంచాలి

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: నిరుపేదలకు అసైన్డ్ సీలింగ్ భూములను పంచాలని రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశాడు. వ్యవసాయ కార్మిక సంఘం నిరుపేదలు, కూలీలు బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం భూ పంపిణీ చేపట్టాలని, తద్వారా కూలీల వలసలు తగ్గుతాయన్నాడు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ శ్రీరాములు నాయక్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటా చలపతి, పి. నరసింహులు, బి. నాగరాజు, టి శ్రీనివాసులు, రాజమ్మ, రమణప్ప, అనిత, గంగారాణి, స్వప్న, టి రమణ, పి మోషన్, దీప పాల్గొన్నారు.

పెట్రోల్‌బంక్‌లో కోటి 30లక్షల స్వాహాపై నిగ్గు తేల్చాల్సిందే :వైస్ చైర్మన్ బంగారు రెడ్డి

విశాలాంధ్ర-పొద్దుటూరు: ప్రొద్దుటూరు పురపాలక సంఘానికి చెందిన పెట్రోల్ బంకులో కోటి 30 లక్షల స్వాహా పై నిగ్గు తేల్చాల్సిందే అని వైస్ ఛైర్మెన్ బంగారు రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంగారు రెడ్డి మాట్లాడుతూ నిన్న తెదేపా పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ లు పత్రికా ప్రకటనలో కోటి 30 లక్షలు స్వాహా విషయంలో బంగారు రెడ్డి చేతివాటం అంటూ మాట్లాడటం ఎంతవరకు సమంజసం అన్నారు. పెట్రోల్ బంక్ నిర్వహణ పూర్తిగా మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుంటే వైస్ చైర్మన్ గా నాకు ఏమి సంబంధం అన్నారు. పెట్రోల్ బంక్ లో పనిచేసే సిబ్బంది ప్రైవేట్ వాహనాలకు డీజిల్ అప్పుగా పట్టడంతోనే అవినీతి బయటపడింది అన్నారు. కోటి 30 లక్షలు వసూలు చేసేందుకు తెదేపా వారు దీక్షలు చేసి రాబట్టాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ఉస్మాన్, శివ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ అకాడమీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: సమస్యలను పరిష్కారించాలని కోరుతూ బుధవారం విజయవాడలోని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ శుబ్లీని ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ శుబ్లీకి ఉర్దూ అకాడమీ ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ ఉర్దూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఉద్యోగుల సంఘం నాయకులు అభిద్, ఖాజా, షరీఫ్, జావీద్, జాహెద్, నసీబజన్, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలను పాటించాలి

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని ఎస్సై పరమేష్ నాయక్ ఆటో డ్రైవర్లకు సూచించాడు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద మండలంలోని ఆటో డ్రైవర్లను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చాడు. డ్రైవర్లు కాకి చొక్కాలు ధరించాలని మందు త్రాగి వాహనాలు నడపరాదని , అతిగా డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాల రికార్డులను పెటుకోవాలని సూచించాడు. నిబంధనలు పాటించని వారిపై నమోదు చేస్తానని హెచ్చరించాడు. వాహనంలో ఎక్కువ ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నాడు.

వైద్య సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలి

విశాలాంధ్ర-రాయచోటి: వైద్య సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్.రాధికా పేర్కొన్నారు. బుధవారం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి కేంద్రంలో జిల్లాలోని అన్నీ ఆసు పత్రుల్లో పనిచేస్తున్న ఏఆర్టి, ఐసిటిసి, ఎస్టిఐ, క్షయ వ్యాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ హెచ్ఓటిబి కన్సల్టెంట్ డాక్టర్ టి.యస్ నితీష్ రామ్, డిస్ట్రిక్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్యా, పిపిఎం ఆరోగ్య ప్రణీత్, క్లస్టర్ సూపర్వైజర్ పివి ప్రసాద్, డిఎండిఓ సిలార్ సాబ్, క్లస్టర్ ప్రెవెన్షన్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, టిబి సిబ్బంది, స్వచంద సంస్థల ప్రాజెక్ట్ మేనేజర్లు, ఎల్ డబ్ల్యూయస్ అల్లవల్లి పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో తప్పిదాలకు రాజీనామా చేయలేదే

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి

విశాలాంధ్ర-పొద్దుటూరు: భారతదేశంలో విమాన ప్రయాణం 70శాతం ఇండిగో సంస్థ నిర్వహిస్తుంటే జరిగిన తప్పిదాలకు కేంద్ర విమాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడటం వింతగా ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి ఎద్దేవా చేశారు. తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లింగారెడ్డి మాట్లాడుతూ విమాన శాఖ నిర్లక్ష్యం వల్ల కేంద్ర ప్రభుత్వంపై, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ప్రజా వ్యతిరేక విధానాలకు పట్ల హైకోర్టు ఎన్నో సార్లు మందలించిందని మరి అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే గా ఉన్న రాచమల్లు ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. గుజరాత్ లో విమానం గాలిలోకి ఎగిరిన 30 సెకండ్లలో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారని మరి అక్కడి ప్రజా ప్రతినిధులు రాజీనామా చేయాలని కోర లేదా అని గుర్తు చేశారు. ప్రమాదవశాత్తు జరిగిన దాడికి ప్రభుత్వ పాలకులపై రుద్దడం సరి కాదన్నారు. వైసీపీ హయాంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ ను తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చెల్లించింది అన్నారు. ఈ సమావేశంలో మల్లెల లక్ష్మీ ప్రసన్న, కామినిశెట్టి బాబు, టప్పా మహబూబ్ బాష పాల్గొన్నారు.

జంతువుల హక్కులను పరిరక్షిద్దాం

- జెవివి జాతీయ సమాచార కార్యదర్శి సమావుల్లా

విశాలాంధ్ర-పులివెందులు: మానవ హక్కులతో పాటు జంతువుల హక్కులను పరిరక్షిద్దామని జెవివి జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా తెలిపారు. ప్రపంచ జంతువుల హక్కుల ఆయన ఆయన మాట్లాడుతూ ఇంటి కాపలాకు, నేర పరిశోధనకూ కుక్కలను గణనీ యంగా వినియోగిస్తారన్నారు. వ్యవసాయాని కి, మంచు కొండల్లో, ఎడారుల్లో మనుషులను గమ్యానికి చేరవేయడానికి జంతువులను ఉపయోగిస్తారని సర్కస్ వంటి ప్రదర్శనల్లో ఎన్నో జంతువులు, పక్షులతో విన్యాసాలు చేయిస్తారని ఒక్క మాటలో చెప్పాలంటే, మనిషి జంతువులపై ఆధారపడి జీవిస్తున్నాడు తప్ప, జంతువులు కేవలం ప్రకృతిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. అయినా, మనుషులు వాటిని వెంటాడి, వేటాడి హరించడం క్షంతవ్యం కాదన్నారు. మనుషుల నుంచి తప్పించుకోవడానికి జంతువులకు ఉన్న ఆవాసం అడవి. దాన్ని కూ డా వదలకుండా నేడు మనిషి హరిస్తుండటం తెలిసిందేన్నారు. మాంసం కోసం, చర్మాల కోసం జంతువులను వేటాడ్నే వాళ్లు కొందరైతే, కేవలం వినోద క్రీడగా సంరక్షణా చట్టం' రూ పొందింది. దీని ప్రకారం వన్యప్రాణులను వేటాడటమే 30కాదు, పట్టుకుని బంధించడం కూడా 19 నేరమే. ఇక పెంపుడు జంతువుల పేరుతో కూడా అనేక హింసలకు గురవుతున్నా యన్నారు. హక్కులు కేవలం మనిషికే కాదు జంతువులకూ ఉండాలన్న ఉద్దేశ్యంతో యూని వర్సల్ డిక్లరేషన్ యానిమల్ రైట్స్ ని ప్రకటిం చారని తెలిపారు. ఈ డిక్లరేషన్ని 1998లో ప్రపంచ దేశాలు ఆమోదించాయని. మానవ హక్కుల దినమైన డిసెంబర్ 10న జంతువుల హక్కుల దినంగా చేయడంద్వారా మనుషులు, జంతువులు ఒకటేనన్న సందేశం అందరికీ అందించడమే దీని ప్రధాన లక్ష్యమన్నారు. మనుషులకు ఏ చిన్న కష్టం తెలెత్తినా వెంటనే ధర్నాలు, ఆందోళనలు, న్యాయ పోరాటాలు చేస్తారు. జంతువులకు, పక్షులకు కూడా కొన్ని హక్కులుంటాయని మనుషులు ఎందుకు గుర్తించరన్నది అందరూ ఆలోచించాలన్నారు. సృష్టిలోని ప్రతిప్రాణీ జీవించడానికి సమాన హక్కులు ఉండాలి. ఒక జీవి ప్రాణాలను హరించే హక్కు మరో జీవికి లేదు, ఉండకూడదన్నారు. దాన్ని గుర్తించి జంతువులు, పక్షుల సంక్షేమం కోసం ఎంతో కృషి సాగించిన 'సాధు టీఎల్ వాస్వాని' పుట్టిన రోజైన నవంబర్ 25ను ప్రతి సంవత్సరం జంతు ప్రేమికులు, జంతు సంరక్షణా సంస్థలు ఇండియాలో 'జంతువుల హక్కుల దినం'గా పాటిస్తున్నాయని తెలిపారు.

పర్యావరణ పరిక్షణపై అవగాహన ఉండాలి: జెడ్పీటీసీ

విశాలాంధ్ర-పులివెందుల: విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని జెడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి పేర్కొన్నా రు. మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నిర్వహించిన జాతీయ సేవా పథకం యూనిట్-2 కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. లతారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు సేవాభావం కూడా అలవరచుకోవాలన్నారు. దేశ భవిష్య త్‌కు విద్యార్థులే కీలకమన్నారు. ఎన్ఎస్ఎస్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సేవాగుణం అలవాటు పడుతుందన్నారు. కాగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణ ఆవస్యకతను విశదీకరించారు. నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

సిగటోకా తెగులు నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: అరటిలో వ్యాపించే సిగటోకా తెగులు నియంత్రణపై స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం సేవా కేంద్రం సిబ్బందికి అవగాహన కల్పించారు. అరటి రైతులకు సిగటొక ఆకుమచ్చ తెగులు నివారణ మరియు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు మరియు గెలల యాజమాన్యంపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అరటి పరిశోధనా స్థానం, కొవ్వూరు సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్ర కుమార్, ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు రవిచంద్రబాబులు పాల్గొన్నారు. ఉద్యాన అధికారి మాట్లాడుతు ఇటీవల కురిసిన వర్షాల వలన అరటి పంట లో సిగటోక ఆకు మచ్చ తెగులు ఉధృతి పెరిగే అవకాశం ఉందని అందువలన మందు పిచికారీ చేసిన తరువాత మాత్రమే తెగులు సోకినా ఆకులను కోసివేయాలని, భూమిలోని తెమను చూసుకొని తోటకు నీరు పెట్టాలని తెలియజేసారు. ప్రస్తుతం వర్షాల తర్వాత యూరియా, పోటాష్ లను డ్రిప్‌లో పంపించాలని తెలియజేశారు.

ఎస్పీ చేతుల మీదుగా నగదు పురస్కారం



విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని తోట్లపల్లె సమీపంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ డాక్టర్ అంబేద్కర్ మహా గురుకుల పాఠశాల కళాశాలలో కళాశాల ఇంటర్ విద్యార్థి హర్షవర్ధన్ జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో మహిళల పట్ల, వరకట్న వేధింపులు లైంగిక వేధింపులకు దాడులుపైన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో బ్రహ్మంగారిమఠం మండలం అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థి ద్వితీయ బహుమతిని ఎస్పీ విశ్వనాథ్ చేతుల మీదుగా తృతీయ బహుమతిని నగదు 2000 రూపాయలు పురస్కారం అందుకున్నారు. వీరితో పాటు పలు పాఠశాల విద్యార్థులను అభినందించి ఉపాధ్యాయులను కూడా అభినందించారు. అదేవిధంగా బ్రహ్మంగారిమఠం హెడ్ కానిస్టేబుల్ చిన్న వెంకటసుబ్బయ్య అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు వారి సిబ్బంది విద్యార్థిని సన్మానించి అభినందించారు. పాఠశాల సిబ్బంది విద్యార్థిని, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 30 లోపల ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలి..

విశాలాంధ్ర-కడప: మండలంలోని చౌటపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపైన అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ రెడ్డి, సిబ్బంది రాధికా భాయ్, కవిత పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపండి

విశాలాంధ్ర-నందలూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థాపించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యల పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ పేరుతో భారీ ర్యాలీలు, ఉద్యమాలు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీల బృందం బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ జరగకుండా చర్యలు తీసుకోవాలనికోరుతూ వినతి పత్రం సమర్పించారు.

అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: అగ్రికల్చరల్ కడప మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్‌గా షేక్. హుస్మాన్ ఘని, రాజు వెంకటసుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు చేశారు. బుధవారం కడప మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డ్ అధికారి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటామని, పదవి ఇచ్చిన ఎమ్మెల్యే మాధవి, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవి నుంచి తమకు గుర్తింపు వచ్చిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో కేసులు పెట్టి వేధించారని చెప్పారు. గతంలో లోపాయ కారి ఒప్పందాలు చేసుకునేవారని పేర్కొన్నారు. శ్రీనివాసరెడ్డి ధైర్యం చెప్పి తనని నడిపించాలని తెలిపారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. పదవులు పొందిన వారు రైతు సంక్షేమం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి గెలుపుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడే వారికి పదవులు గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయకత్వంలో రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనదారులకు అద్భుత అవకాశం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: జిల్లా వాహనదారులకు ఒక ముఖ్య గమనిక హైకోర్టు ఆదేశాల మేరకు, ఈ నెల డిసెంబర్ 13వ తేదీ, శనివారం నాడు జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్లో పెండింగ్‌లో ఉన్న ఈ-చలాన్లను చెల్లించడానికి ప్రభుత్వం ఒక సువర్ణావకాశాన్ని కల్పించింది.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా, వాహనదారులు తమ వాహనాలపై ఉన్న పెండింగ్ ఈ-చలాన్ల విషయంలో ఎటువంటి అదనపు చర్యలు లేకుండా, కేవలం అసలు మొత్తాన్ని మాత్రమే చెల్లించి, క్లియర్ చేసుకునే అవకాశం లభిస్తుంది. గతంలో లేని విధంగా వస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ, "పెండింగ్ చలాన్లు కలిగిన వాహనదారులు ఈలోక్ అదాలత్ ద్వారా తమ భారాల్ని తగ్గించుకోవచ్చు. పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించి, ప్రజలకు ఉపశమనం కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. కావున, అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, చలాన్లను తక్షణమే చెల్లించాలి" అని కోరారు.

జిల్లా కేంద్రం సాధకుడుకి పాలాభిషేకం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్: రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండల కేంద్రం లోని టీ చాకిబండలో మండల టిడిపి అధ్యక్షుడు మూగి రెడ్డప్ప సూచనల మేరకు మండల నాయకులు అర్షద్, ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మండిపల్లి పల్లి రాంప్రసాద్ రెడ్డి కి పాలాభిషేకం ఈ కార్యక్రమంలో భాగంగా అర్షద్ మాట్లాడుతూ మాన వసేవే మాధవ సేవగా అనునిత్యం ప్రజా సంక్షేమం కోసమే పాటుపడే నాయకుడే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అని కొనియాడారు. ఎన్నికల సమయంలో జిల్లా కేంద్రాన్ని తరలిపోకుండా రాయచోటి నీ కొనసాగిస్తానని అప్పట్లో హామీ ఇచ్చారు.చెప్పిన మాట తప్పకుండా ప్రజల ఆకాంక్ష ధ్యేయంగా పట్టు బట్టి రాయచోటిని జిల్లా కేంద్రంగా నిలబెట్టడంలో ఆయన కృషి ఎంతో ఉందని చెప్పవచ్చు ఇందులో భాగంగానే కృతజ్ఞతాభివందనలతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద రెడ్డి, కార్తీక్, రఘు నాథ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి ,అక్రమ్ ,శివారెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ నాగరాజా, బాబు, హరినాద్ రెడ్డి, అస్లం, వెంకటాద్రి, దేవా ,శివ, కుమార్, వెంకట్రాంరెడ్డి ,రమణ, రాజేంద్ర, బండ అంజి, మొదలగు టిడిపి నాయకులు ,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రతి వినతిని స్వయంగా పరిశీలించిన మాధవి రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో తక్షణమే స్పందిస్తూ, ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందేలా అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సంబంధించిన సమస్యలు పెండింగ్ లేకుండా పరిష్కారం కావాలని అధికారులకు స్పష్టంగా సూచించారు. ప్రజల సమస్యలకు ప్రత్యక్షంగా స్పందిస్తూ, అవసరమైన చోట ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలను పర్యవేక్షిస్తూ ముందుకు సాగుతామని ఆమె తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని మాధవి రెడ్డి పేర్కొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న సీఎం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-మైలవరం: ముఖ్యమంత్రి చంద్ర బాబు ప్రజలను మభ్యపెడుతుపాలనా చేస్తున్నా రని ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి ఆరోపించారు. బుధవారం జమ్మలమడుగులో ఎమ్మెల్సీ ఆధ్వ ర్యంలో వైసిపి నేతలు మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన సంత కాల సేకరించిన యాభై వేల ప్రతులను కడ పకు వాహనంలో తరలించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పేదలకు వైద్య విద్య ను అందించాలని ఉద్దేశంతో మాజీ ముఖ్య మంత్రి జగన్ 17 మెడికల్ కాలేజీ లను తీసు కువచ్చి, ఐదు కాలేజీలు పూర్తికాగా మిగిలినవి నిర్మాణంలో ఉన్నాయని ప్రస్తుత ప్రభుత్వం వాటి నిర్మాణం చేయకుండా అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఇసుకను అక్రమంగా అమ్ముకుంటు నది ని దోచుకుంటున్నారని, ఇసుక అక్రమంగా తరలి వెళ్లడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే నిమ్మకు నీరేత్తినట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సల్ సభ్యుడు గిరిధర్ రెడ్డి, జిల్లా వైసీపీ నేత మోహన్ రెడ్డి, పెద్దముడియం మండల పరిశీలకులు, చిన్న కోమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, పెద్దముడియం మండల కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర నేత జయన్న, రామాంజినేయులు, కిషోర్ కుమార్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, సుబ్బ నరసయ్య,వద్దిరాల ఉప సర్పంచ్ కులయప్ప,శివారెడ్డి భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.